సంపుటం 18 సంచిక 110

రిజిస్టరు నెం. H 45 స్థాపితము 1925

గోలకొండ పత్రిక

25-4 1960 హైదరాబాదు సోమవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు 7 నయాపైసలు

101257

బెంగాల్ ముఖ్యమంత్రి దండకారణ్య పర్యటన

జగదల్‌పూర్ (దండకారణ్య), ఏప్రిల్ 24. కేంద్ర పునరావాస మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా, బెంగాల్ పునరావాస మంత్రి శ్రీ పి. సి. సేన్, ఆహార మంత్రి శ్రీ టి. కె. ఘోష్, పునరావాస ఉప మంత్రి శ్రీ కుమారి మాయా బెనర్జీ, శ్రీ అతుల్య ఘోష్ (ఎం.పి.)లతో కలిసి యీవేళ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ ప్రత్యేక విమానంలో మూడు దినాల పర్యటనపై కలకత్తానుండి దండకారణ్య ప్రాంతానికి వచ్చారు. ఈ ప్రాంతంలో 1800 శరణార్థి కుటుంబాలు ప్రస్తుతం నివసిస్తున్నాయి. శరణార్థులందరినీ ఇక్కడికి తరలించాలని తలంచబడింది.

రెండు గుండెలున్న 17ఏండ్ల ఫ్రెంచి బాలిక!

ఫ్యాకిస్, ఏప్రిల్ 24: కార్మెలా డిఫలెస్ అనే 17 సంవత్సరాల బాలికకు రెండు హృదయాలు ఉన్నట్లు డాక్టర్లు కనుగొన్నారు. గుండె జబ్బువలన ఆమెను ఆసుపత్రిలో చేర్చారు. ఆమె 12 వ పట్ట అనారోగ్యంవలన పాఠశాలను విడిచినట్లు ఆమెతండ్రియైన నికలస్ డిఫలెస్ (19) అనే రైతకారుడు చెప్పాడు. ఆమెకు ఏమైనా ఆపరేషన్ అవసరమేమో నిర్ణయించడానికై రెయింట్ జర్మన్-ఎన్-లాయే ఆసుపత్రిలోని డాక్టర్లు పరిశీలిస్తున్నారు శస్త్రచికిత్సకు పూనుకొనే ముందు 8 సంవత్సరాల పరిశీలన అవసరమని వారు అడిగారట. వైద్యప్రపంచంలో ఇదొక చిత్రమైన కేసుగా పరిగణించబడుతున్నది.

నెహ్రూ-చౌ ఎన్‌లై చర్చలు అసంపూర్ణంగానే ముగుస్తాయా?

ప్రతి గ్రామంలోను పాఠశాల ఏర్పాటు

పిల్లలు మైలు దూరంకన్న పోనక్కర లేకుండా, 40 మంది విద్యార్థులకొక టీచర్ చొప్పున పథకం

హైదరాబాద్, ఏప్రిల్ 24

రాష్ట్రంలో బడిలేని ప్రతిగ్రామంలో ఒక బడిని తెరచుటకు జిల్లా విద్యాధికారులు ప్రత్యేకశ్రద్ధ వహించవలసిందిగా ఆదేశమివ్వబడినదని విద్యాశాఖడైరెక్టర్ డా॥ రాంలాల్ పత్రికా ప్రతినిధులకు తెలిపారు. తృతీయ ప్రణాళికా కాలపు మొదటి సంవత్సరం (1961-62) లో నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యను ప్రవేశ పెట్టుటకు ఈవిధానము దోహదకారి కాగలదన్నారు.

ఇదివరకు బడిలేని గ్రామంలో బడి తెరచుటకు కొత్త టీచర్ల సహాయము తీసుకొనవలసినదిగా డి.ఇ.ఓ.లకు సలహా ఇవ్వబడినది. ఇప్పుడున్న బడులలో అవసరం ఉన్నట్లయితే కొత్త ఉపాధ్యాయులను తీసుకోకుండా అనుభవంగల ఉపాధ్యాయులను తీసుకోవలసిందని కూడా వారికి ఆదేశింపబడినది. పాత బడి లోని ఉపాధ్యాయుల సంఖ్యను పెంచవలసివస్తే వీలయిన విధంగా ఒక బడినుండి మరొక బడికి బదిలీలద్వారా అవసరాన్ని పూర్తిచేసుకోవాలని కూడ తెలుపబడినదన్నారు.

40 మంది విద్యార్థులకొక ఉపాధ్యాయుడు చొప్పున ఏర్పాటు ఉండగలదని డా॥ రాంలాల్ చెప్పారు. నిర్బంధ ప్రాథమిక విద్యా పథకాన్ని అమలుజరుపుటకు సంసిద్ధులు కావలసిన అగత్యం జిల్లా అధికారులకు తెలుపబడినది.

కొత్తబడులకు కావలసిన వసతుల గురించి ప్రశ్నించగా శాశ్వతకట్టడి సెలను నిర్మిస్తే గ్రామాలలో ఈ సమస్యేఉత్పన్నంకాదని ఆయనభావించారు. కాని ఈవిషయంలో జంటనగరాలలోనే ఇబ్బందిని ఎదుర్కొనవలసి వస్తుందని మునిసిపల్ కార్పొరేషన్ వారి సహకారంతో ఈ సమస్య పరిష్కారము కాగలదన్న తన ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు. ఆంధ్రలో నిర్బంధ ప్రాథమికవిద్యాబాధ్యత స్థానిక సంస్థలపైన ఉన్నదని తెలంగాణాలో ఆవిధంగా లేదన్నారు శ్రీ రాంలాల్. ఇది ప్రభుత్వం పరిశీలించవలసిన మరో అంశమని ఆయనసూచించారు.

సంచార పాఠశాలలు

కేంద్రప్రభుత్వంనుండి తగు సహాయము లభించని పక్షంలో ప్రాథమిక విద్యా సత్వరవ్యాప్తికిగాను సంచార పాఠశాలలను తెరచేవిషయం ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖవారి పరిశీలనలో ఉన్నదనికూడా డా॥ రాంలాల్ తెలిపారు. ప్రాథమిక విద్యకుగాను రాష్ట్ర తృతీయ ప్రణాళికలో తగు మొత్తం కేటాయించనిపక్షంలో ఉత్పన్నమయ్యే పర్యవసానాన్ని ఎదుర్కొనుటకు విద్యాశాఖవారు సంసిద్ధులగుచున్నారని ఆయన ప్రకటించారు.

ఈ సంచార పాఠశాలలవలన పిల్లలు విద్యార్జనకొరకు ఒక మైలు దూరము కంటే దాటిపోవలసినఅవసరం తొలగిపోతుందని ఆయన అన్నారు. ఈ పరిస్థితి ప్రత్యేకించి తక్కువ జనసంఖ్య కలిగిన గ్రామాలు దూరముగా ఉన్న ఏజన్సీ ప్రాంతాలలో కలదని అన్నారు. అటువంటిచోట్ల విద్యార్థులకు మారుగా టీచర్లే పరిసర గ్రామాలకు వెళ్ళి చదువునేర్పుటకు వీలుగా వారి కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారని అన్నారు.

ఉపాధ్యాయినుల అధికారకాశం

ఉపాధ్యాయ వృత్తిలోకి అధిక సంఖ్యలో స్త్రీలను ఆకర్షించుటకు వీలుగా రాష్ట్ర విద్యాశాఖవారు తగు శ్రద్ధ వహిస్తున్నారనీ పట్టణాలలో ఉపాధ్యాయినుల కొరత అసలేలేదనీ గ్రామాలలో ఈకొరత చాలా ఉన్నదనీ డా॥ రాంలాల్ పేర్కొన్నారు. కాబట్టే విద్యాశాఖవారు ఈ విషయంలో ప్రత్యేకసౌకర్యాలను కల్పించ తలపెట్టారు.

గ్రామాలలో ఉపాధ్యాయినులకు గాను నివాసగృహాలు కట్టుటకు వీలు కల్పించబడింది.

సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో తగుశ్రద్ధ చూపించినఎడల బేసిక్ శిక్షణ సంస్థలలో శిక్షణ కాలములో ఉపాధ్యాయినులు హాస్టల్‌లో ఉండాలనే నిర్బంధం తొలగించబడిందని ఆయన చెప్పారు. కొత్తగా ప్రాథమిక పాఠశాలలకు టీచర్లను చేర్చుకొనేప్పుడు సమానార్హతలున్న ఎడల స్త్రీలకే ఎక్కువ ప్రాధాన్యం చూపబడుతుందని కూడా ఆయన వివరించారు.

కులవిధాన నిషేధం చాల అవసరం

వెనుకబడిన తరగతుల మహాసభను ప్రారంభిస్తూ హోం వ్యవహారాలమంత్రి శ్రీ దాతార్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

కేంద్ర హోం వ్యవహారాల మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ నేడిక్కడ అఖిల భారత వెనుకబడిన తరగతుల ఫెడరేషన్ కన్వెన్షన్‌కు ప్రారంభోత్సవం చేస్తూ దేశంలో వర్గరహిత సమాజాన్ని నిర్మించడానికిగాను ప్రజలలో ఏ వర్గంలోనూ వెనుకబడిన తత్వం లేకుండా సాధ్యమైనంత తొందరలో చేయాలని అన్నారు.

వెనుకబడినతనం, ప్రజాస్వామ్యం కలసి పని చేయవన్నారు. దేశంలో కుల విధానాన్ని రద్దు చేయడం ప్రజాస్వామ్య, సంఘ ప్రయోజనాల దృష్ట్యా చాల అవసరమన్నారు.

దేశం వెనుకబడిన ప్రజల విద్యా. ఆర్థికాభివృద్ధికి కృషి చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనీ, అందుకు తగు కృషి జరుగుతున్నదనీ ఆయనన్నారు. దేశంలో వెనుకబడిన వారి అభివృద్ధికి రు. 14 కోట్ల 25 లక్షలు కేటాయించబడినవన్నారు.

కేంద్ర వ్యవసాయ మంత్రి, ఫెడరేషన్ అధ్యక్షుడూ అయిన డా॥ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ వెనుకబడిన తరగతుల పరిస్థితిని మెరుగుపరిచే పనిని సత్వరం పూర్తి చేయాలని తన అధ్యక్షోపన్యాసంలో ప్రభుత్వాన్ని అర్థించారు. వీరి జీవితం నిమ్న జాతులు, క్రైస్తవ జీవితం కంటె అధ్వాన్నంగా ఉందన్నారు.

వెనుకబడిన తరగతుల కమీషన్ సిఫార్సుల్ని ప్రభుత్వం వెంటనే అమలు జరపాలని కోరుతూ మహాసభ తీర్మానించినది.

సెంట్రల్ రైల్వేలోని డైనింగ్ బోగీలు

జులై 1 నుండి రైల్వేశాఖ నిర్వహణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

సెంట్రల్ రైల్వేలోని వివిధ రైళ్ళలో నడుపబడుతున్న డైనింగ్ బోగీల నిర్వహణ జులై 1 నుండి సెంట్రలు రైల్వే స్వయంగా చేపడుతుందని సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ డి.ఆర్. ఖన్నా నిన్న తెలిపారు, కాజీపేటలో రైల్వే కాటరింగ్ అకౌంటు బరు 1 నుండి ప్రవేశపెడతాగట.

ప్రస్తుతంఉన్నరిఫ్రెషుమెంటు ఏజన్సీలు కాక వివిధ సెంట్రల్ రైల్వే ప్రాంతాలలో మరో 25 ఔటు ఏజన్సీలు ఏర్పాటు చేయదలిచినట్లుకూడాఆయనఅన్నారు.

రైల్వేమంత్రి శ్రీ జగజీవన్ రాం అధ్యక్షతన జరిగిన సెంట్రల్ రైల్వే పార్లమెంటరీ లాంఛన ప్రాయ సంప్రదింపుల సంఘం సమావేశంలో శ్రీ ఖన్నా ఈ విషయాలు తెలిపారు.

కావలికాల్వకై నిధి సేకరణ

రైతుసభ నిర్ణయం

నెల్లూరు, ఏప్రిల్ 24

నిన్న కావలిలో జరిగిన కావలి రైతుమహాసభ కావలి కాల్వ పథకానికి పెట్టుబడి పెట్టేందుకు నిధి సేకరించాలని ఏకగ్రీవంగా నిర్ణయించినది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించిన యీ మహాసభకు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, పరిశ్రమల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి కూడా హాజరైనారు.

ఆ కాల్వవలన లాభపడే రైతులు నుండి ఎకరానికి రు. 100 చొప్పున్ మెంట్ విరాళంగాగాక ఋణంగా రు. 40 లక్షలు సేకరించాలనినిర్ణయించబడింది.

ముఖ్యమంత్రి, యితర మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులకి కావలి రాగానే ఘనమైన స్వాగతమివ్వబడింది వారినిఉత్సేరించారుకూడ.

ఒప్పుకున్న అంశాలకే తిరిగి పేచీ

కాల్వనీటి చర్చలలో పాకిస్థాన్ వైఖరి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ఇండో-పాకిస్థాన్ కాలువనీటి సమస్య చర్చలు వాషింగ్టన్‌నుండి లండనుకు మార్చబడంలో చర్చలవాయిదాగాని, చర్చల వైఫల్యంగాని జరిగినట్లు కాదని అధికారులు వెల్లడించారు.

ఈవరకే పరిష్కారమయిన కొన్ని అంశాలపై తిరిగి పాకిస్థాన్ అభ్యంతరాలు తెలుపడంతో ఇటీవల ఈ చర్చలలో కొంతఇబ్బంది యేర్పడినమాట వాస్తవమే. సింధునదీ మైదానపు నదులపై జమ్ముకాశ్మీర్‌లో మైనర్ రిజర్వాయర్‌లు నిర్మించడానికి 1954లో ప్రపంచబ్యాంకు ప్రతిపాదనలప్రకారం అంగీకరించి పాకిస్థాన్ ఇప్పుడుఅభ్యంతరము తెలుపుతున్నది. ఈరిజర్వాయర్ల వలన పాకిస్థాన్‌కు తెందేనీరు యేమీ అటంకపరుపబడదు.

ప్రధాని నెహ్రూ, ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్‌లను స్వయంగా కలిసే అవకాశం కోసం ప్రపంచ బ్యాంకు ఉపాధ్యక్షుడు ఇల్లిస్ చర్చలను లండనుకు మార్చారు.

ఐదు రోజులైనా యింకా ప్రారంభ దశలోనే ఉన్నవట

చౌతో పంత్, ఉపప్రధాని చెన్‌యీతో కృష్ణమీనన్ చర్చలు: ఎస్. దత్, కున్‌హోవోల నాయకత్వాలలో ఉద్యోగుల చర్చలు గూడా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

భారత, చైనా ప్రధాని మంత్రుల ఆరు రోజుల చర్చలు రేపు అసంపూర్ణంగానే ముగియగలవని భావించబడుతున్నది. చైనా-భారత సరిహద్దు వివాద పరిష్కారానికి యింకా మార్గాన్వేషణలోనే వారు ఉన్నట్లు కనబడుతున్నది.

నేటి ఉదయం నెహ్రూ-చౌఎన్‌లైలు సమావేశమై 10-30 నుండి 1-45 వరకూ 3 గంటల 15 నిముషాలపాటు నెహ్రూ ఇష్టచర్చలు జరిపారు. ఉద్యోగులు క్రింది అంతస్థులో ఎదురుచూస్తూనే ఉన్నా, నెహ్రూ వారిని పిలవలేదు.

ఈ ఐదు రోజులలో ఉభయ నాయకులూ మొత్తం 16 గంటలకుపైగా చర్చలు జరిపారు.

ఉద్యోగుల స్థాయి చర్చలు

మన ఉద్యోగుల్ని చైనా ఉద్యోగులతో చర్చలు జరుపుమని నెహ్రూ ఆదేశించారు. ఫలితంగా రాష్ట్రపతి భవనంలో చైనా విదేశాంగశాఖ సహాయ మంత్రి చియాతోకున్‌హోవో, చాంగ్ హన్ చిన్, చియన్ చియాటుంగ్ మున్నగు చైనా బృందంవారితో విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. దత్, పెకింగ్‌లోని భారత రాయబారి జి. పార్థసారథి, ఉత్తర డివిజన్ డైరెక్టర్ జగత్ మెహతా, చారిత్రక విభాగ డైరెక్టర్ డా॥ ఎస్ గోపాల్ చర్చలు జరిపారు. ఉద్యోగులు సమావేశమై డాక్యుమెంట్లపై చర్చలు జరిపి, ఒకరి అభిప్రాయాల్ని ఒకరు తెలుసుకోవడం యిది రెండోసారి.

చైనా ఉపప్రధానితో రక్షణ మంత్రి మీనన్ చర్చలు

ఉభయ ప్రధానులు చర్చలు జర్పుతుండగా భారత రక్షణమంత్రి కృష్ణ మీనన్ చైనా ఉపప్రధాని, విదేశాంగ మంత్రి అయిన మార్షల్ చెన్‌యీతో రాష్ట్రపతి భవనంలో 90 నిముషాల పాటు చర్చలు జరిపారు. గతరాత్రి 10 నుండి 12-30 వరకూ ఉభయ మంత్రులూ చర్చలుజరిపారు చైనా ఉపమంత్రి చాంగ్ హాన్‌పు కూడా హాజరైనారు.

చైనా ప్రధాని, యితర మంత్రులు మధ్యాహ్నం చర్చల విషయమై తమలోతాముసంప్రతించుకొన్నారు.

చౌతో పంత్ చర్చలు

సాయిత్రం ప్రధానమంత్రి పంత్ రాష్ట్రపతి భవనానికివెళ్ళి చైనా ప్రధాని చౌఎన్‌లైను కలుసుకొని గంటసేపు చర్చలు జరిపారు. రేపు సాయంత్రం పంత్ రాష్ట్రపతి భవనంలో చైనాప్రధానికి విందు చేస్తున్నారు. రేపురాత్రి చౌఎన్‌లై చైనా రాయబారి కార్యాలయంలో నెహ్రూకు ఆయన సహచరులకువిందు చేస్తున్నారు.

ఏప్రిల్ 26 న ఉదయం 8-45 కు చౌఎన్‌లై బృందం ఆగ్రాకుండుకు బయలుదేరుతుంది. రేపుగాని, 26 తేదీ ఉదయంగాని సంయుక్త ప్రకటన వెలువడుతుంది. నెహ్రూ మంగళవారం లోకసభలో ఒక ప్రకటన చేస్తారు.

ఈ చర్యలసరళివిషయమై ఉభయ వర్గాలు రహస్యంగా ఉంచుతున్నారు. అయితే చర్చలు యిప్పటికే అసంపూర్ణంగానే ఉన్నట్లు రాజకీయ పరిశీలకులంటున్నారు.

.....

జగద్గురు శంకరాచార్య, శారదాంబాదేవిగార్ల విగ్రహ ప్రతిష్ఠ

హైదరాబాద్, ఏప్రిల్ 24

శ్రీమత్ జగద్గురు శ్రీ శంకర భగవత్పాదులు, శ్రీ శారదాంబాదేవి గారల విగ్రహముల ప్రతిష్ఠ 28-4-60 తేదీన ఉదయం 9-15 గంటలకు శ్రీ జగద్గురు శంకరాచార్య శృంగేరీ శారదాపీఠాధిపతులచే, రాజా వెంకటరావు లింబేకర్ రాణి ఇందుమతీబాయి లింబేకర్ గారలచేత నల్లకుంట, యూనివర్సిటీ రోడ్డులో నూతనముగా నిర్మింపబడిన శంకర మఠంలో జరుపబడును.

శ్రీ జగద్గురు శంకరాచార్యుల వారు 1-5-60 తేదీన ఉదయం10-30 గంటలకు (శంకర జయంతి రోజున) ధర్మోపనయనములు జరుపుతారు.

శ్రీ శంకర జయంతి ఉత్సవముల సందర్భంగా శ్రీ జగద్గురువులవారు విద్వత్సభలను సదరు శంకర మఠములో 28-4-60 నుండి 1-5-60వరకు జరిపి, 1-5-60 రోజున సభలలో పాల్గొన్న పండితులకు శ్రీ జగద్గురువులవారు సన్మానాలు జరుపుతారు.

శ్రీ జగద్గురు శంకరాచార్యుల వారి ఊరేగింపుఉత్సవము 25-4-60వ తేదీన సాయింత్రం 5 గంటలకు గౌలిగూడా రామమందిరంనుండి బయలుదేరి యూనివర్సిటీ రోడ్డులోని శంకర మఠమునకు సుల్తాన్ బజారు మార్గంగా బంగారు పల్లకీలో వెళ్ళుతుంది

ఆతేదీలలో ప్రజలు అధికసంఖ్యలో సదరు శంకర మఠమునకు విచ్చేసి విద్వత్సభలనూ, ప్రతిష్ఠాపనోత్సవములనూ, ధర్మోపనయనములనూ, ఊరేగింపు ఉత్సవములను తిలకించి శ్రీ జగద్గురువులవారిని దర్శించి వారి నుండి ఆశీర్వాదములను, ప్రసాదాన్నలను స్వీకరించగలరని స్వాగతసమితి వారు ప్రార్థిస్తున్నారు.

మూడో ప్రణాళికలో అవసరమయ్యే స్త్రీ సిబ్బంది

ప్రణాళికా రచనా సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

తృతీయ ప్రణాళికా కాలములో వివిధ తరగతుల స్త్రీ కార్యకర్తలు యెంతమంది అవసరమయ్యేదీ ప్రణాళికా రచనా సంఘం యిటీవల తాత్కాలిక అంచనాలను తయారు చేసింది. కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ తాలూకు అంగబలం వ్యవహారాలశాఖ డైరెక్టరు కార్యాలయం ప్రతినిధులూ, కేంద్ర కార్మిక,ఉద్యోగ సాధక మంత్రిత్వశాఖ తాలూకు పునరావాస ఉపాధి కల్పనశాఖ డైరెక్టరు జనరల్ కార్యాలయం ప్రతినిధులూ, కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ప్రతినిధులూ సంయుక్తంగా పరిశీలనలు జరిపి పై అంచనాలను తయారు చేశారు.

పై అంచనాలనుబట్టి 1960-61లో 3,220 మంది స్త్రీ వైద్యులూ, 1965-66లో 4 360 మంది స్త్రీ వైద్యులూ తక్కువకాగలరని తేలింది. 1960-61 తో 7,000 మంది వైద్యులూ,1965-66లో5,000 మందివైద్యులూ మొత్తం మీద తక్కువ కాగలరు. అందువల్ల స్త్రీ వైద్యులకొరత పురుషవైద్యుల వల్ల తీరగలదనడానికి అవకాశంలేదు. మరొక విధంగామేమంటే స్త్రీవైద్యుల కొరత 1960-61లో కంటే 1965-66 లో మరింత యెక్కువ వుండడం, మొత్తం వైద్యులకొరత 1960-61 లోనే ఎక్కువ వుంటుంది.

నర్సులవిషయంలో కొరత ద్వితీయ ప్రణాళికా కాలం ఆఖరుకు 3,300 ఉంటుంది. ఈ కొరత 1965-66వాటికి 1400కు తగ్గిపోగలదు మంత్రసానులు, సహాయ నర్సు- మంత్రసానులకొరత, తృతీయ ప్రణాళికా కాలంలో విశేషంగా వుండగలదు. ముందు ముందు ఈ కొరత తీర్చకావడం యథార్థమే అయినా అతిత్వరలో ఈ కొరత తీరే అవకాశం లేదు.

తగినన్ని శిక్షణ సంస్థలను నెలకొల్పి వాటిలో చేర్చుకునేఅభ్యర్థులసంఖ్యను పెంచి ఈ కొరతలను ముఖ్యంగా సహాయ నర్సు- మంత్రసానుల కొరతను తీర్చాలని సిఫార్సు చేయబడింది.

6-11, 11-14, 14-17 సంవత్సరాల వయస్సుగలవర్గాలవారికి విద్యాసౌకర్యాల విస్తరణ ప్రస్తుత ధోరణిలోనే కొనసాగితే స్త్రీ అధ్యాపకుల శిక్షణ సౌకర్యాలు కూడా ద్వితీయ ప్రణాళికలోవలెనే వుంటే, తృతీయ ప్రణాళికా కాలంలో ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత (హైయ్యర్ సెకండరీ)పాఠశాలలలోశిక్షణపొందిన స్త్రీ అధ్యాపకుల కొరత 18,520గా వుండగలదు.

సాంఘిక సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకూ, పరిశ్రమలలో నైపుణ్యంతోకూడిన పనులకూ, నైపుణ్యం అవసరంలేని పనులకూ,అవసరమయ్యే స్త్రీల సంఖ్యను గురించి శాశ్వతిక అంచనాలు తయారుచేశారు.

అమ్మకమునకు సిద్ధముగా నున్నది

హైదరాబాద్ షాప్స్‌ఆక్టును అనుసరించిన ఆంధ్ర ప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు ఆక్టు:

వెల: రూ. 2-60 N P.

పబ్లిషర్స్: లేబర్ లా పబ్లికేషన్స్

టెలిగ్రాఫ్ ఆఫీసు ఎదుట, 873, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

సర్వాధికారిగా ఉండడానికే రీ నిర్ణయం: తర్వాత రాజీనామా?

అధికారంలోఉన్న తన లిబరల్‌పార్టీకి ముందు విడాకులు ఇస్తూ కొరియా అధ్యక్షుని ప్రకటన

మంత్రివర్గాన్ని ఏర్పరచుమని హుచుంగుకు పిలుపు

సియోల్, ఏప్రిల్ 24

దక్షిణకొరియాను 12సంవత్సరాలుగా పరిపాలిస్తున్న 85సంవత్సరాల ప్రెసిడెంట్ సింగ్మన్‌రీ ఈ వేళ అధికార లిబరల్ పార్టీ నాయకత్వ పదవికి రాజీనామా చేసి పరిపాలనాధికారిగా ఉండడానికే నిశ్చయించాడు. మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయమని పరిపాలనావేత్త అయిన హుచుంగ్ (65)ను కోరాడు. ఆ తరువాత రాజీనామా యివ్వవచ్చునని భావించబడుతున్నది.

ఈవిషయాన్ని జాతీయ అసెంబ్లీ డిప్యూటీ నాయకుడు యూజైహాక్ ప్రకటిస్తూ సింగ్మన్‌రీ తరువాత ప్రెసిడెంట్ అవుతాడని భావించబడిన వైస్ ప్రెసిడెంట్ లీ కూడా అసెంబ్లీ స్పీకర్ పదవితోపాటు అన్ని పదవులకూ రాజీనామా ఇస్తాడని ప్రకటించాడు. ఈ ప్రకటనకు ముందు హుక్, లీతో చర్చించి వచ్చాడు. (సింగ్మన్‌రీకి సంతానం లేనందున ఒక పిల్లవాడిని పెంచుకున్నాడు, ఆ పిల్లవాని తండ్రియే లీ.)

అయితే నిన్న లీకిపూంగ్ ప్రకటించిన ప్రకటనకు నేడు రీ కావించిన ప్రకటనకూ ఏమీ సంబంధంలేదు తన కార్య నిర్వహణాధికారాల్ని రీ వదులుకున్నాడని నిన్న లీ ప్రకటించాడుగాని యీవేళ పార్టీ నాయకత్వానికి రాజీనామా ప్రకటిస్తూ సింగ్మన్‌రీ చేసిన ప్రకటన తద్విరుద్ధంగా ఉంది.

రీ ఇలా నేడు ప్రకటించాడు:

"పార్టీకి విడాకులు ఇచ్చి కేవలం సర్వాధికారిగా, పరిపాలనాధిపతిగా ఉండి దేశానికి సేవచేయడమే మంచిదన్న అభిప్రాయానికి వచ్చాను".

దక్షిణ కొరియాలో మంత్రివర్గ పద్ధతి ప్రభుత్వం ఏర్పాటుచేస్తానంటూ తాను లీతో ఒప్పందానికి వచ్చినట్లు నిన్న ప్రకటింపబడిన అంశాన్ని నేటి ప్రకటనలో రీ పేర్కొనలేదు, ఖండించనూలేదు. సర్వాధికారిగా తానెన్నాళ్ళు వ్యవహరించేది కూడా రీ తెలుపలేదు.

నిన్న కార్య నిర్వహణాధికారాల్ని రీ వదులుకొన్నాడని లీ ప్రకటించిన పిమ్మట అన్ని ప్రణాళికలూ కూడా కలిసి రేపటినుండి దక్షిణ కొరియా రాజ్యాంగ సవరణ ముసాయిదా బిల్లు తయారు చేయడానికి పూనికను వెల్లడించాయి. ఈలోగానే 43 మంది లిబరల్ పార్టీ అసెంబ్లీ సభ్యులు రాజ్యాంగ సవరణ బిల్లు ముసాయిదా తయారు చేశారు. దీని ప్రకారం ప్రెసిడెంటు నామమాత్రపు అధిపతిగాను సాయుధ సేనాధిపతిగాను వ్యవహరిస్తాడు, ఆయనను ప్రజలు కాకుండా జాతీయ అసెంబ్లీ ఎన్నుకుంటుంది.

నిన్న కూడా కొన్ని దక్షిణ కొరియా నగరాల్లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయట.

సియోల్ ప్రశాంతంగానే ఉంది. నగరంలో క్రిస్టియన్, బౌద్ధ దేవాలయాలు,సినిమాలు, నాటకశాలలు (గత మంగళవారం మూసివేయబడినవి) నేడు తెరవబడ్డాయి మార్షల్‌లా నిబంధనలు కూడా సడలింపబడుతాయని తెలుపబడింది.

గతరాత్రి ఆసుపత్రిలో ఒక విద్యార్థి మరణించడంతో సియోల్, పూసాన్, క్వాంజులలో కొట్లాటల వల్ల మరణించినవారి సంఖ్య 127 కి చేరింది.

దక్షిణ కొరియాకు కొత్త కేబినెటు

తాను ఏర్పాటుచేస్తానని హుచుంగ్ ప్రకటన

సియోల్, ఏప్రిల్ 24

సీనియర్ దక్షిణ కొరియా రాజకీయవేత్త హుచుంగ్ తాను ప్రెసిడెంటు సింగ్మన్‌రీ తరపున ఒక కేర్‌టేకర్ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేస్తానని, బాధ్యతగల ప్రభుత్వం ఏర్పడేవరకూ రెండు మూడు నెలలపాటు అధికారంలో ఉంటామని అన్నారు. పూర్వమంత్రివర్గం గత ఏప్రిల్ 19 వ తేదీ కలతల అనంతరం రాజీనామా యిచ్చింది.

అభివృద్ధి కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్‌కు అగ్రస్థాయి

గతయేడాది సమాజాభివృద్ధి కృషిని సమీక్షిస్తూ ప్లానింగ్ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 24

ద్వితీయ ప్రణాళికా కాలములో (1955 ఆఖరు వరకు) వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు గాను ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం 919.[illegible] లక్షలు ఖర్చు చేయగా ప్రజలు విరాళాలుగా యిచ్చిన మొత్తం 422.62 లక్షలున్నదనీ, మొత్తం యావద్దేశంమీద యీ ప్రజా విరాళం సరాసరి 5 శాతం ఉంటే, మన రాష్ట్రంలో 45 శాతం వరకూ సాధించబడిందనీ యీ వేళ ప్రణాళికాభివృద్ధి ప్రచార శాఖల మంత్రి శ్రీ పి.పి.తల రంగారెడ్డి చెప్పారు.

మేలు రకం విత్తనాల పంపిణీ, కంపోస్టు గుంతల ఏర్పాటు, వ్యవసాయ ప్రయోగ ప్రదర్శనల విషయములో యావద్దేశంమీద ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థాయినందుకున్నదనీ, ఫెర్టిలైజర్లు, అభివృద్ధికర వ్యవసాయ పరికరాల పంపిణీలో మాత్రం రెండోస్థాయి లభించిందనీ ఆయన వివరించారు. వేరుగా 21 అంశాలు ప్రత్యేక సమీక్షకుతీసుకోగా మంచినీటి బావుల మరమ్మతు, గ్రంథాలయముల ఏర్పాటు, యువజన కర్షక క్లబ్బుల నిర్మాణం మున్నగు ఆరు అంశాలలో దేశం మొత్తంమీద మన రాష్ట్రానికి ప్రథమ స్థానం, గ్రామాలలో పాయిఖానాల నిర్మాణం, మురుగు కాల్వల నిర్మాణంలో రెండో స్థానం లభించినట్లుకూడా ఆయన వివరించారు.

ప్రథమ ప్రణాళికలో కేంద్రం ఆంధ్ర ప్రాంతానికై 16 నీటి యిసక్ల పథకాలు, 8 డ్రైయినేజి పథకాలు 631.78 లక్షల విలువ మేరకు ఆమోదించగా 1956 మార్చి ఆఖరుకు వీటిపై 223.92 లక్షలు ఖర్చుచేయబడి మిగిలిన 407.81 లక్షలు రెండో ప్రణాళికకు ఉంచబడింది. 157.43 లక్షలవరకు స్పిల్ ఓవర్ స్కీములు 240 లక్షల కేంద్ర సహాయం కూడా ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలకై మంజూరైంది ఇవికాక 45.27 లక్షల విలువగల సికింద్రాబాద్ నీటిసప్లయి-హైదరాబాద్ డ్రైయినేజి రీ మోడలింగ్ స్కీంగూడా మంజూరైంది ఆ విధంగా రెండో ప్రణాళికలో. మొత్తం 442.70 లక్షల పథకాలు లభించాయి.

అయితే రెండోప్రణాళిక మొదటి నాల్గేళ్లలో 255.123 లక్షలు ఖర్చయ్యాయి; 60-61 లో 81.50 లక్షలు కేటాయించారు.

రెండో ప్రణాళికలో 80 లక్షల వ్యయంతో 459 గ్రామాలకు చెందిన విశాఖపట్నం, మాచెర్ల, పత్తికొండ, కదిరి ప్రాంతాల్లో జాతీయ గ్రామీణ నీటిసప్లయి - పారిశుద్ధ్య పథకాలు చేపట్టారు. దీనికి సగం ఖర్చు కేంద్రం గ్రాంటు రూపంలో లభిస్తుంది. 1956 మార్చి ఆఖరుకు 41.27 లక్షలు ఖర్చయింది.

గత మాసంలో 272 గ్రామాలందు నీటిసప్లయి పథకాలు, 1701 పాకీ దొడ్ల నిర్మాణం పూర్తయింది. 167 నీటి సప్లయి పథకాలు ఇంకా పూర్తికావాలి. ఈ పథకాలక్రింద తెలంగాణలో కర్టెథాన్, గద్వాల,ఉట్నూరు యూనిట్లకై 2వ ప్రణాళికలో 89.39 లక్షలు మంజూరు కాగా, 1960 మార్చి ఆఖరుకు 27.949 లక్షలు ఖర్చయింది. 60-61 లో 8.40 లక్షలు కేటాయింపబడ్డాయి. మార్చి ఆఖరుకు 352 బావులు, 2226 లెట్రిన్లు నిర్మాణము పూర్తయింది; ఇంకా 153 బావులు, 558 లెట్రిన్లు నిర్మించడము జరుగుతున్నది.

సహకారం పద్దుక్రింద 60-61 బడ్జెటు లో 137.66 లక్షలు కేటాయించారు. వెయ్యి క్రొత్త గ్రామ సహకార సంఘాల నిర్మాణానికి, 2 వేల వరకుగల ప్రస్తుత సంఘాల పునరుజ్జీవనానికి, 25కొత్త వరపతి యూనియన్ల ఏర్పాటుకు యీ ధనం వినియోగం కావాల్సిఉంది.

రోదసీయానానికి కృత్రిమ మానవుడు

బోరిస్ డానిలిన్

వార్తాసంస్థ విలేకరి

మాస్కో, ఏప్రిల్ 24

స్వయం చలనక రోదసీ నౌక తొలి ప్రయాణం చంద్రగ్రహానికే నన్నది నుస్పష్టం అని బోరిస్ డానిలిన్ అనే శాస్త్రజ్ఞుడు "టీచర్స్ గజెట్"లో వ్రాశారు. అది మొదట్లో చంద్ర గ్రహంపై తిరగలేకపోయినప్పటికీ, ముఖ్యమైన ఖగోళ విజ్ఞాన పరిశీలనలు సాగించగలదు. చంద్రగ్రహంనుండి భూమికి విశ్వగోళాల ఛాయాచిత్రాలను పంపగల ఒక స్వయంచలనక ఖగోళ పరిశోధనాలయం యీనాడు సుసాధ్యం అని వ్రాశారాయన.

ఇతర గ్రహాలకు మానవుడు వెళ్లడానికి ముందు క్లిష్టమైన గణకయంత్ర సాధనాలు వెళతాయి. మానవుని రోదసీయానం సుసాధ్యమేగాని, అందుకై ప్రయత్నించడానికిది సమయం కాదు. ఎలక్ట్రానిక్ మస్తిష్కం బాహ్యరూపంలోనే కాక అందులోని ప్రాథమిక ప్రక్రియల స్వభావంలో కూడా మానవ మస్తిష్కానికి విభిన్నమైనది. అయినప్పటికీ, మానవ మేధస్సు చేసే పనులు కొన్ని చేయగల యంత్రాలను తయారు చేయవచ్చును.

ఒక ఆటోపైలట్ - "నక్షత్ర దిక్సూచి"- రాకెట్‌ను నడుపుతుంది. ఎలక్ట్రానిక్ బ్రెయిన్ దర్శకత్వాన రాకెట్ తన నిర్ణీతమార్గాన్ని అనుసరిస్తుంది. (-టాస్)

భారతదేశంలో రాగి ఖనిజం ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

దేశంలో 1960 జనవరి, ఫిబ్రవరి నెలలలో 66,778 మెట్రిక్ టన్నుల రాగి ఖనిజం ఉత్పత్తి అయిందని భారత గనుల సమాచారశాఖ ప్రకటించింది. నిరుడు అదేకాలంలో 65,091 మెట్రిక్ టన్నుల రాగిఖనిజం ఉత్పత్తి అయింది.

బీహారులో సింగ్‌భం జిల్లాలోనే ఈ సంవత్సరం యీ మొత్తమంతా ఉత్పత్తి అయింది.

సమీక్షా కాలంలో రాగి లోహం ఉత్పత్తి 1,407 మెట్రిక్ టన్నులు. 1959 లో అదేకాలంలో 1,066 మెట్రిక్ టన్నుల రాగిలోహం ఉత్పత్తి అయింది. అంటే ఉత్పత్తి నూటికి 29 వంతులు హెచ్చినదన్న మాట.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ మీ జీవితానందమును మరియు యోగ్యతను పెంపొందించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు చౌహాన్‌గారితో వెంటనే సంప్రదించండి. డాక్టర్ గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్చును,ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశమువల్ల లాభముపొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు

కెమెరా రు. 5/- లు మాత్రమే



10 సం॥ గ్యారంటితో వైస్ విధానముగల ఆకర్షణీయమైన ఫోల్డింగ్ ఇంగ్లీషు కెమెరా రు. 5/- లకు పొందగలరు.

పోస్టేజి రు. 1-15 న. పై. అదనము.

గమనిక:- మా కాలీర్ సెంటు ప్రచారము కొరకు ఈ స్కీము యొక్క ఉద్దేశము గల్గిన నచ్చని యెడల, డబ్బు వ్యాపారంటీగా వాపసుచేయబడును.

Indian Chamber of Science
Photo Goods Dealers
(G. P. H.)
Jullander- 3.

బల్గేరియాలో యిటీవల బయటపడిన పురావస్తు విశేషాలు

ఇటీవలి సంవత్సరాలలో బల్గేరియాలో, పురాతత్వ విజ్ఞాన రంగంలో నూతన విజయాలు సాధించబడ్డాయి. ఈ దేశంలో మానవ చరిత్రలో అత్యంత ప్రాచీన దశగా ఆధారాలు లభించిన శిలా యుగం గురించి పరిశోధనలు జరపడంపట్ల ఎక్కువ శ్రద్ధ వహించబడింది. ఇస్కార్, ఓస్నుమ్ నదుల తీరాలలోగల గుహలు పరిశీలించబడి, శిలాయుగపు నివాసాలూ, -ముఖ్యంగా ఆరిగ్నాసియన్ సళకు చెందినవి-శిలాయుగపు చివరి కాలపు వస్తువులూ, యితర దశలకు సంబంధించిన వస్తువులూ కనుగొనబడ్డాయి.

కెండేవ సమాలిత్సా గుహలో లభించిన, కెండు ప్రక్కలా చెక్కబడిన శిలాయుధాలు గొప్ప ప్రాముఖ్యం గలవి, అవి జైలెత్ సంస్కృతి నాటివి.

ఈ పరిశోధనలన్నీ దిగువ డాన్యూబ్ నదీ తీరంలో శిలాయుగపు సంస్కృతీ పరిణామంలో వివిధ దశలను విశదీకరించడానికి తోడ్పడ్డాయి.

నూతన శిలాయుగంలోనూ, కాంస్య యుగంలోనూ వుండిన పురాతన సమాజ చరిత్రను పరిశోధించడంలో (అంటే క్రీ. పూ 6000 నుండి 1900 వరకూ) మానవశాస్త్రజ్ఞులు తమ దృష్టిని అనేక ముఖ్యమైన స్థలాలపై కేంద్రీకరించారు.

1946 నుండీ, నోవా జగోరావద్దగల కరనోవో గ్రామం సమీపములో త్రవ్వకాలు జరుగుతున్నాయి. బల్గేరియాలో యింతకుముందెన్నడూ యింత పెద్ద స్థాయిలో త్రవ్వకాలు జరగలేదు.

ఈ ప్రదేశంలో విభిన్న సాంస్కృతిక దశలకు సంబంధించిన అయిదు వేరు వేరు పొరలు కనుగొనబడ్డాయి. ఈ ప్రదేశంలో నూతన శిలాయుగం నుండి (అంటే క్రీ. పూ. 4000) కాంస్య యుగారంభము (క్రీ. పూ. 2000) వరకూ మనుషులు నివసించారని యిక్కడ లభించిన వస్తువులవల్ల వెల్లడయింది.

బాగా అలంకారాలు చెక్కబడిన వివిధ సైజులు, ఆకారాలలో గల అనేక పాత్రలు, అనేక పనిముట్లు, ప్రతిమలు, నగలు, నివాసాల ఆకృతిని గూర్చి, నిర్మాణం గురించి లభించిన సమాచారం-ఇవన్నీ యీ దశలో బల్గేరియా దక్షిణ ప్రాంతాలలో నివసించిన తెగల జీవితం గురించీ, సంస్కృతి గురించీ ఎన్నో విషయాలు తెలియజేస్తున్నాయి.

ప్లోవ్‌దీవ్ లోని రాస్సీలోనూ, యాస్సాతెపేలోనూ జరిగిన త్రవ్వకాలు అద్భుతమైన ఫలితాలనిచ్చాయి. నూతన శిలాయుగం తరువాత దశలకు చెందిన ఒక నివాస ప్రాంతం టర్నోవో జిల్లాలోని హాట్‌నిత్సా గ్రామంవద్ద త్రవ్వబడినప్పుడు- 1957 లో కొన్ని బంగారు వస్తువుల నిధి ఒకటి బయటపడింది. అందులో బంగారు తీగెతో చుట్టబడిన 40 వుంగరాల గొలుసు ఒకటున్నది. దానికి నాలుగు బిళ్ళలు అతకబడి వున్నాయి. వాటిపై విగ్రహాలు చెక్కబడ్డాయి. అది ముఖ్యమైన కర్మకాండ జరిపినప్పుడు మత గురువు ధరించే గొలుసు అయివుండవచ్చును.

బల్గేరియన్ భూములలో రోమన్ పరిపాలనా దశకు సంబంధించిన సమాచారంకూడా యిటీవలి సంవత్సరాలలో ఎక్కువగా లభించింది. రాజ్‌గ్రాడ్ వద్ద ఆబ్రిటస్ పట్టణము బయటపడడం ఒక ముఖ్య విశేషం. ఈ రోమన్ నగరం బాగా ఈశాన్య దిక్కున అంటే యీనాటి దోబ్రోద్జా ప్రాంతంలో వుండేదని యింతకు మునుపు భావింపబడేది.

ఆబ్రిటస్ నగరం చరిత్రలో ప్రసిద్ధికెక్కింది. అక్కడే 251 లో గోత్స్ రోమన్లను పూర్తిగా ఓడించాడు. ఆ యుద్ధంలో రోమన్ చక్రవర్తి ట్రాజన్ డెసియస్ ప్రాణములు కోల్పోయాడు. 1957 లో యీ నగరపు పశ్చిమ ద్వారం కనుగొనబడింది; ఒక గిడ్డంగికూడా బయటపడింది.

డాన్యూబ్ నదీ తీరాల్లో లేక సరిహద్దు గోడ వద్ద అనేక రోమన్ శిబిరాల పరిశీలన 1958లో ప్రారంభమైంది. సిలిస్ట్రా వద్దగల కడుకీయు గ్రామం సమీపాన త్రవ్వకాలు ప్రారంభమయినాయి. క్రీ. శ. 2వ శతాబ్దంలో యిక్కడ నిర్మించబడిన రోమన్ శిబిరం 6వ శతాబ్దం వరకూ అస్తిత్వంలో వుండేదని యిప్పుడు తెలుస్తుంది.

గత సంవత్సరం బల్గేరియన్, జర్మన్ శాస్త్రవిజ్ఞాన పరిషత్తులు స్విస్టోవ్ సమీపాన క్రివినా గ్రామం వద్ద ఒక ప్రాచీన రోమన్ శిబిరాన్ని త్రవ్వితీయడానికి సంయుక్తంగా కృషి చేశాయి. ఈ శిబిరం కోట గోడ, ఒక పెద్ద మందిరం బయటపడ్డాయి. పైపొరలలో స్లావ్ కుండపెంకులు కనుగొనబడింది.

విద్యార్థులకు జాతీయ క్రమశిక్షణ పథకం

పార్లమెంటు సభ్యుల సలహా సంఘం ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

జాతీయ సేవా సంఘం సిఫార్సులను కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ శాఖాలకు పార్లమెంటు సభ్యుల సలహా సంఘం ఆమోదించింది. కేంద్ర విద్యా మంత్రి శ్రీ కె. యల్. శ్రీమాలి అధ్యక్షతక్రింద యీ సంఘం యిటీవల యిక్కడ సమావేశమైనది.

విద్యామంత్రి జాతీయసేవా సంఘం నివేదికలోని ప్రధానాంశాలను సభ్యులకు వివరించి ఆ పథకాన్ని సాధ్యమైనంత త్వరలో అమలు జరపడానికి ప్రభుత్వం ఆతురతతో వున్నదన్నారు. ఆ పథకంలోని వివిధాంశాలను పరిశీలించి ఒక సవివరమైన కార్యక్రమాన్ని రూపొందించి, ఆర్థిక, పాలక విషయక లావాదేవీలను పరిశీలించడానికి ఒక నిర్వహణ బృందం యిటీవలే నెలకొల్పబడినదని ఆయన చెప్పారు. సభ్యులు ఆ సిఫార్సులకు ఆమోదం తెలియచేస్తూ ఆ పథకాన్ని అమలుజరపడంలో విశేష జాగ్రత్త తీసుకోవాలని హెచ్చరించారు. ఆ పథకం అమలుకయ్యే వ్యయం, కార్యక్రమంలోని ముఖ్యాంశాలు, గడువు, దానిని ఏదశలో అమలు జరపాలన్న విషయాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఆ పథకం యొక్క న్యాయశాస్త్ర సంబంధమైన అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఆ పథకం క్రిందకువచ్చే బాలికలను ఎంచుకోవడంలోనూ, వారికోసం రూపొందించే ప్రత్యేక కార్యక్రమాల విషయంలోనూ కడు శ్రద్ధవహించాలని పలువురు సభ్యులు నొక్కివక్కాణించారు. హయ్యరు సెకండరీ పాఠశాలలనుంచీ, ప్రీయూనివర్సిటీ దశనూ ముగించిన విద్యార్థులకు జాతీయసేవ విషయంలో ఒక దశల వారీ పథకాన్ని రూపొందించడమే వస్తుత లక్ష్యం.

శాస్త్రవేత్తల దళంలో 100 మంది నియామకం

1959 లో జరిగిన కృషి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా మండలి ఆధ్వర్యం క్రిందగల శాస్త్రవేత్తల దళంలో తాత్కాలిక నియామకానికి 100 మంది శాస్త్రవేత్తలూ, సాంకేతిక నిపుణులూ అంగీకరించారు. ఆ దళంలో చేర్చుకోడానికి 1959 లో తొలిసారిగా ఎంచుకున్నప్పటి ఫలితాలను పరిశీలించగా ఆహ్వానాలు పంపబడిన 191 మంది అభ్యర్థులలో 102 మంది పదవీ స్వీకరణకు అంగీకారం తెలియచేశారు. 10 మంది మాత్రం నిరాకరించారు. 46 మంది తమకు ఉచితమైన ఉద్యోగాలు విదేశాలనుంచి తిరిగి రాగానే దొరికాయని తెలియచేశారు. 15 మంది అభ్యర్థులు ఉద్యోగాలలో చేరారు. ఎంచుకోబడిన వారిలో అనేక మంది యింకా విదేశాలలోనే వున్నారు. వారు స్వదేశానికి తిరిగి రావడానికి అనుమతి యివ్వబడింది.

ఉన్నత అర్హతలు పొందిన భారతీయ శాస్త్రవేత్తలూ, సాంకేతిక శాస్త్రజ్ఞులూ, విదేశాలనుంచి తిరిగి రాగానే వారికి సరైన ఉద్యోగం శాశ్వతమైనది దొరికేవరకూ ఈ దళంలో తాత్కాలికంగా నియమించడమే దీనియొక్క లక్ష్యం. భారత దేశంలోనే ఉన్నత అర్హతలు పొందిన భారతీయ శాస్త్రవేత్తలను కూడ అందులోకి తీసుకుంటారు. వైద్యం, ఇంజనీరింగు, సాంకేతిక శాస్త్రం, వ్యవసాయం, శాస్త్ర విషయాలలో అర్హతలున్నవారిని తీసుకుంటారు. ఎంచుకున్న వారిని ప్రభుత్వ శాఖలలోనూ, పారిశ్రామిక సంస్థలలోనూ, జాతీయ ప్రయోగ కేంద్రాలలోనూ, విశ్వవిద్యాలయాలలోనూ, సాంకేతిక, శాస్త్ర విజ్ఞాన సంస్థలలోనూ లేక ఆ మండలి నిర్ణయించిన యితర సంస్థలలోనూ పనిచేస్తారు.

న్యూయార్కులో రెండు భారతీయ నాటకాలు

న్యూయార్క్, ఏప్రిల్ 24

రెండు భారతీయ నాటకాలను న్యూయార్కు నగరంలో ప్రదర్శింపబోతున్నారని న్యూయార్క్ టైమ్స్ పత్రిక తెలిపింది.

వచ్చే నాటక ప్రదర్శనాల తరుణంలో "టాగోర్ రచన, "ది కింగ్ ఆఫ్ డార్క్ చేంబర్", ఆర్. కె. నారాయణ్ నవల ననుసరించి హార్వి బ్రైట్, ఆయన భార్య కలిసి రచించిన "డైరెక్ట్" అనే నాటకాలు ప్రదర్శిస్తారు. బ్రైట్ సతి పూర్వం పాట్రీషియా నైట్ హార్ట్ అనే పేరుతో అందరికీ తెలుసు.

బ్రాడ్వేలో విజయవంతంగా ప్రదర్శింపబడిన నాటకం "ది డిసెన్ వాన్ టెడ్" నాటక రచయితలలో ఒకరైన బ్రైట్ భారతదేశానికి అపరిచితుడు కాదు. ఒక ఫోర్డు ఫౌండేషన్ పథకం క్రింద ఆయన కొన్నేళ్ళక్రితం భారతదేశం సందర్శించారు. అప్పుడొకసారి శ్రీ నారాయణ్‌ను కలుసుకొన్నారు. కాని ఆ సమయంలో "గైడ్" ప్రస్తావన రాలేదు. తర్వాత భారతదేశపు గొగాల్, చెకోవ్ అని పేరుపొందిన శ్రీ నారాయణ్ సంవత్సరంన్నర క్రితం ఇక్కడకు వచ్చాడు. ఆయన బ్రైట్ దంపతులను కలుసుకొన్నారు. "ఆ సమయంలో" "ది డిసెన్ వాన్ టెడ్" నాటకం ప్రదర్శనలు జరుగుతున్నవి. ఆ నాటకంచూచి శ్రీ నారాయణ ఎంతో మెచ్చుకొన్నాడు. తాను రచించిన నవలల్లో ఒక దానిని నాటక రూపంలోనికి అనువదించవలసిందిగా బ్రైట్‌ను పదే పదే కోరాడు.

శరత్కాలంలో "ది కింగ్ ఆఫ్ ది డార్క్ చేంబర్" నాటకం ప్రదర్శిద్దామనుకొంటున్నారు. ఇంచుమించు ఇదే సమయంలో అంటే సెప్టెంబరులో రవీంద్ర శత వార్షిక జయంతి ఉత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుగనున్నది. రవీంద్ర జయంతి (1861) ని పురస్కరించుకొని ఈ నాటక ప్రదర్శనతోపాటు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. అమియా చక్రవర్తి సంకలనం చేస్తున్న రవీంద్ర నాటక, గేయ సంపుటిని ఇక్కడ మాక్మిలన్ సంస్థ ప్రచురిస్తుంది. కృష్ణ కృపాదాని రచించిన రవీంద్ర జీవిత చరిత్రను ప్రచురిస్తారు; బ్యూక్లిన్ మ్యూజిక్ అకాడమీ, టౌన్ హాల్ బ్యూక్లిన్ కాలేజీ; హార్వర్డు, యేల్ మొదలైన విద్యా కేంద్రాల్లో ఉపన్యాసాలు జరుగుతవి; భారతీయ పండితులను ఇక్కడకు రప్పించి వివిధ కళాశాలల్లో ఉపన్యాసాలు ఇప్పించే యోచన కూడా జరుగుతున్నది; అమెరికా నెటేట్, ప్రతినిధుల సభలు ఆయనకు జోహార్లర్పిస్తాయి".

భారతీయ జీవిత రీతి ఆధారంగా రచింపబడిన సంగీత రూపకం "క్రిస్టిన్"ను న్యూయార్కులో ప్రదర్శించేటందుకు తుది రిహార్సలు పూర్తి అయింది. ఈ సంగీత ప్రధాన నాటకాన్ని నోబెల్ బహుమాన గ్రహీత పెరల్ బక్ రచించారు.

ఆస్ట్రేలియాను విద్యార్థి ప్రతినిధి వర్గం

ఆంధ్ర విశ్వవిద్యాలయంనుంచి కుమారి శకుంతలారామన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయ విద్యార్థుల సంఘం ఆహ్వానంపై ఏడు గురు సభ్యులతో కూడిన భారత విశ్వవిద్యాలయ విద్యార్థి బృందం యీ ఏడాది మే, జూన్ నెలలలో ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది.

భారత సాంస్కృతిక సంబంధాల సంస్థ సహకారంతో, యీ పర్యటన ఏర్పాటు చేయబడింది.

ఈ బృందంలో సభ్యులు వీరు:- కుమారి కుక్కూ-మాథుర్ (ఢిల్లీ విశ్వవిద్యాలయం), కుమారి మీరా ప్రసాద్ (పాట్నా విశ్వవిద్యాలయం), కుమారి పి. రిత్వీ (ఢిల్లీ విశ్వవిద్యాలయం), కుమారి శకుంతలారామన్ (ఆంధ్ర విశ్వవిద్యాలయం), శ్రీ రామ్ లభయా (ఢిల్లీ విశ్వవిద్యాలయం), శ్రీ శ్యామ్ ఎస్. సామి (బొంబాయి విశ్వవిద్యాలయం), శ్రీ టి. మదన్ మోహనరావు (మరాఠ్వాడా విశ్వవిద్యాలయం).

ఈ బృందం సభ్యులు మే 4 న తేదీన ఆస్ట్రేలియా చేరుకుంటారు. ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయాలన్నిటినీ సందర్శిస్తారు. న్యూజిలాండ్ కూడా వెడతారు.

1959 లో తొమ్మండుగురు ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయ విద్యార్థుల బృందం భారతదేశంలో ఆరువారాల పాటు పర్యటన జరిపారు.

"క్రీడా విషయక సర్వస్వం"

సోవియట్‌లో స్వీకరణ

మాస్కో, ఏప్రిల్ 24

మూడు సంపుటాలలో "క్రీడా విషయక సర్వస్వం" అనే గ్రంథాన్ని "వ్యాయామ కళ, క్రీడల ప్రచురణాలయం ప్రచురించింది. సోవియట్ దేశానికీ, విదేశాలకూ సంబంధించిన వ్యాయామ కళాసమాచారం ఒకచోట ఇవ్వబడడం సోవియట్ దేశంలో యిదే ప్రథమ పర్యాయం.

15 పారంలలో కూడిన యీ గ్రంథం 50,000 ప్రతులలో అచ్చు వేయబడుతున్నది. మొదటి సంపుటం 1960 లోనూ, తక్కిన రెండు సంపుటాలు 1961 లోనూ అచ్చుపూర్తవుతాయి

ఈ గ్రంథంలో 12,000 పదాలు వివరింపబడ్డాయి. 1,000 వ్యాసాలు ఉన్నాయి. వ్యాయామ కళ చరిత్ర, సోవియట్ దేశంలో క్రీడల అభివృద్ధి, వ్యాయామ కళకు సంబంధించిన విజ్ఞాన శాస్త్రం మొదలైన విషయాల గురించి యీ వ్యాసాలు వ్రాయబడ్డాయి. సోవియట్ దేశంలోనూ, ప్రపంచం ఇతర ప్రాంతాల్లోనూ ఆడబడుతున్న దాదాపు 60 క్రీడల గురించి వ్రాయబడింది.

సోవియట్ క్రీడా సంస్థలకూ, అంతర్జాతీయ ఒలింపిక్ సంస్థకు మధ్యగల సంబంధాల గురించిఒక వ్యాసంఉన్నది. 1,000 మంది సోవియట్ ప్రముఖ క్రీడాకారులు యీ గ్రంథంలో వ్యాసాలను వ్రాస్తున్నారు. ప్రొఫెసర్ పయోతర్ రుదిక్, ప్రొఫెసర్ సెరాఫిమ్ వెతుసోవ్, ప్రొఫెసర్ నికొలాయ్ యాకొవ్లేవ్, ప్రొఫెసర్ మిఖైల్ ఇవానిత్స్కి మొదలైనవారు దీనికి సంపాదకులుగా పని చేస్తున్నారు.

వ్యవసాయాభివృద్ధి సంఘ స్థాపన

తంగళ్ళపల్లి, ఏప్రిల్ 24

నల్లగొండ జిల్లాలోని చౌటుప్పల పంచాయతి సమితికి చెందిన తంగళ్ళపల్లి గ్రామములో 21 ఏప్రిల్ గురువారమునాడు వ్యవసాయాభివృద్ధి సంఘము స్థాపించబడినది. ఆనాటి ఉదయం గ్రామ వ్యవసాయదారుల మహాసభ ఏర్పరిచి, గ్రామ పెద్దలు సంఘ ముఖ్యోద్దేశములు దానివలన వ్యవసాయదారులకు కలుగు లాభములను రైతులకు తెలిపినారు. గ్రామ పంచాయతి అధ్యక్షులు శ్రీ ఎం. రాంరెడ్డి అధ్యక్షతన ఈ సంఘమునకు 15 గురు సభ్యులుగల ఒక కార్యవర్గం నియమించబడింది. శ్రీజంగం వడ్డేశం అధ్యక్షులు, శ్రీ సహదేవరెడ్డి ఉపాధ్యక్షులు శ్రీ రామకృష్ణారెడ్డి కార్యదర్శి, శ్రీ వేణుగోపాల్ రెడ్డి కోశాధికారి మరి 11 గురు కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

కార్యవర్గ సభ్యులు నిస్వార్థతతోను, నిష్పాక్షికంగాను సంఘోద్దేశములను అమలు పరుచుచు వ్యవసాయాభివృద్ధికై రైతులకు తోడ్పడవలయునని, యిందుకు ప్రభుత్వము పూర్తి సహకారమివ్వగలదనీ సభకు హాజరైన స్థానిక (చౌటుప్పల) గ్రామ సేవక్ తెలిపినారు. (ప్ర. వి.)

.....

ఉత్పత్తి పెంపుదల వ్యవహారాల మహాసభ

న్యూఢిల్లీలో సోమవారంనాడు ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

యజమానులు, కార్మికుల ప్రతినిధులూ, ప్రభుత్వ ప్రతినిధులూ ఉత్పత్తి పెంపుదల సంస్థలూ యీనెల 25వ తేదీన యిక్కడ సమావేశమై ఉత్పత్తి పెంపుదల వ్యవహారాలను గురించి చర్చలు జరుపుతారు. రెండు రోజులపాటు జరిగే యీ సమావేశానికి దేశీయాంగమంత్రి శ్రీ గోవింద్ వల్లభ్‌పంత్ ప్రారంభోత్సవం జరుపుతారు. జాతీయ ఉత్పత్తి పెంపుదల సంస్థవార్షిక సమావేశ సందర్భంలో ఆసంస్థ ఈ సమావేశాన్ని యేర్పాటు చేసింది ఈ సంస్థ అధ్యక్షులు, కేంద్ర పారిశ్రామికమంత్రి శ్రీమనూభాయ్ షా యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఉత్పత్తి పెంపుదలకు సంబంధించిన వివిధ అంశాలనుగురించి చర్చించేందుకు అవకాశం కల్పించడమే యీ సమావేశం లక్ష్యం.

శ్రీ నావల్. హెచ్. టాటా, భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ డి. రామానుజం, కేంద్ర ఉక్కు గనులూ ఇంధన మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ధార్, ప్లాన్ మెటులిత్యులైన శ్రీ ఎన్. సి. సి. ఎంథోవెన్, శ్రీ జి. కె. సోమానీ, శ్రీ జె. ఎమ్. శ్రీనగేష్, శ్రీ వై. ఎ. ఫజల్ భాయి ప్రభృతులు యీ సమావేశంలో ప్రసంగిస్తారు.

పిట్టకథలు:

పెంకి పిల్లాడు

ఒకసారి ఒక తండ్రి తన పిల్లలతో యిలా అన్నాడు: "ఒకే అబ్బాయిలూ రేపు మీ అమ్మ పెన్నుతో రొట్టె చేస్తుంది. ఎవరు తింటారు రా?".

"నేను తింటాను" అన్నాడొక పిల్లవాడు.

"మనం ఒక పందిని చంపబోతున్నాము. దానిని ఎవరు తింటారు రా?".

"నేను తింటాను" అంటూ మళ్లీ ఆ పిల్లాడే జవాబిచ్చాడు.

"మనం ఒక బాతును చంపి కూరవండబోతున్నాం. దానిని ఎవరు తింటారు రా?".

"అది కూడా నేనే తింటాను" అన్నాడా పిల్లవాడు.

"రేపు మనం పొలంలోకి వెళ్తాము. ఎవరు దున్నుతారు నా పొలాన్ని?".

"బాగుంది, ఆ పని మనం నేనే ఎందుకు చెప్పాలి? తక్కినవాళ్ళని మాటాడమను" అన్నాడా పెంకి పిల్లవాడు.

× × ×

బలవంతంచేస్తే జరగని పని

ఒకసారి సూర్యుడూ, చల్లగాలీ తమ్ముడ్డారిలో ఎవరు బలవంతులని వాదించుకున్నాయి. ఒక పెద్ద ఉన్నికోటు వేసుకుని ఒక బాటసారి ఆదారంట పోతున్నాడు. చల్లగాలి సూర్యుడితో యిలా అన్నది:

"మనిద్దరిలో ఎవరు యీ బాటసారిచేత కోటు విప్పించేయగలరో చూదాం,రా" గాలి తన శక్తి కొద్దీ వీచింది. గాలి ఎంతగట్టిగా వీస్తూంటే బాటసారి అంతగట్టిగా కోటును తన శక్తికానికొద్దీ పెట్టుకున్నాడు. గాలికి కోపం వచ్చింది; మరింత గట్టిగా వీచింది; చెట్లకొమ్మలు విరిగి నేలపడ్డాయి. వాడు పూర్తిగా అలసిపోయాడు. కాని బాటసారిచే కోటు విప్పించలేకపోయింది గాలి.

తరువాత సూర్యుని వంతువచ్చింది. సూర్యుడు చిరునవ్వు నవ్వుకూ ఆప్యాయంగా మబ్బులలోంచి బయటికి వచ్చాడు. బాటసారికి ఉక్కపోసింది. కొద్దినేపట్లో తన ఉన్ని కోటును తీసివేశాడు.

× × ×

పొగరుబోతు

ఒక పేదవాడు ఆడివికెళ్లి కట్టెలు కొట్టుకుని, పీపుమీద వేసుకుని పట్టణంలో అమ్ముకునేందుకు వెళ్లేడు. కట్టెలు పొడవుగా వున్నందువల్ల ఎవరికైనా తగులుతాయేమోనని వాడు "అయ్యా, మీ బట్టలు జాగ్రత్త, బట్టలు జాగ్రత్త" అని అరుచుకుంటూ వెళ్ళేడు.

ఆదారంట వెళుతున్న పొగరుబోతు ఒకడు కట్టెలు కొట్టుకునే యీ దరిద్రుడికి దారిచ్చి ప్రక్కకి తప్పుకోవడమేమటనుకున్నాడు. అతని కోటు కొక కర్ర తగిలి బాగా చిరిగింది. పొగరుబోతు కోపంతో రెచ్చిపోయాడు. అతడు పేదవాడిని న్యాయమూర్తివద్దకు యీడ్చుకెళ్లి తనకు జరిగిన నష్టానికి పరిహారం యివ్వాలని కోరేడు. ఈ నష్టం ఎలా జరిగిందని న్యాయమూర్తి చాలసార్లు అడిగాడు, కాని పేదవాడు ఒక్కమాటైనా అడలేదు.

"ఈ మూగవాడిని వాదగ్గరకెందుకు తీసుకు వచ్చావయ్యా? వాడి నుండి నేను ఏ విషయమూ తెలుసుకోలేను, ఏం లాభం?" అన్నాడు న్యాయమూర్తి పొగరుబోతుతో.

"అయ్యా, వాడు కేవలం మూగవాడిలా నటిస్తున్నాడండీ-వాడు వీధిలో కట్టెలు మోసుకెళుతూ "అయ్యా మీ బట్టలు జాగ్రత్త" అని కేకలేస్తూ నడిచాడు" అన్నాడు పొగరుబోతు.

"సరే అయితే, వాడలా అరిస్తే, నువ్వెందుకు జాగ్రత్త పడలేదు?" అని న్యాయమూర్తి కేసు కొట్టివేశాడు.

ఇంగ్లీషునుగూర్చి ఏదో తెల్పివేయడం తగును

రాష్ట్ర గవర్నర్ అభిప్రాయం

హైద్రాబాద్, ఏప్రిల్ 24

పరిపాలనలోను విద్యా సంస్థలలోను ఇంగ్లీషును తొలగించి వేయదలచేముందు దానిని ఏదో త్వరలోనే తెల్పివేయడం మంచిదని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు స్వల్పకాలిక పేపరి కోర్సు ముగింపు ప్రసంగాన్ని చేస్తూ రాష్ట్ర గవర్నర్ ధీమన్ నీలం అన్నారు

ఇప్పుడు ఇంగ్లీషు నేర్చుకోవడంలో డబ్బు మరియు మానవశక్తిని విరివిగా వినియోగిస్తున్నామని మనమందరం ఈ భాషను తీసివేస్తే అంతా వృథాయే అవుతుందని ప్రశ్నించారు.

* చిత్రసీమ *

"ఎక్సయిజ్ పన్నుభారాన్ని ఎగ్జిబిటర్లు కూడా కొంత భరించాలి"

హైద్రాబాద్ స్టేట్ ఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్స్ 13 వ వార్షిక సమావేశం ఛేంబర్ కార్యాలయంలో జరిగినప్పుడు అధ్యక్షుడు మహ్మదలీ కర్మాలీ నాథానీ ప్రసంగిస్తూ భారత ప్రభుత్వం ఎక్స్‌పోజ్ చేసిన ఫిలింలపై విధించిన ఎక్సయిజు పన్నుభారం పరిశ్రమను చాల దెబ్బకొట్టేదిగా ఉందనీ కాలట్టి పరిశ్రమ సక్రమ నిర్వహణకు అనువుగా యీ భారాన్ని ప్రొడ్యూసర్లు, డిస్ట్రిబ్యూటర్లే భరించాలనుకుండా ఎగ్జిబిటర్లుకూడా కొంత భరించాల్సివస్తుంది సబబు అని సూచించారు ఫిలింలపైగల ఎక్సయిజు పన్ను రేటును ఆయన తీవ్రముగా వ్యతిరేకించారు.

గత యేడాది ఫిలిం వ్యాపారం చాలవరకు అభివృద్ధిని చూపిందనీ అయితే యీ అదనపు పన్ను మూలముగా అది గణనీయం కాకుండా పోతున్నదనీ కర్మాలీ అన్నారు. ఫిలిం పరిశ్రమమీద విధిస్తున్న యీ పన్నుల వల్ల అసలీ పరిశ్రమ ఎంతవరకు బ్రతకగలదన్న సందేహం కూడా పుడుతున్నదన్నారు. సానుభూతితో ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోకపోతే వేలాదిమంది యీపరిశ్రమ నుండి తొలగింపబడి నిరుద్యోగులయ్యే ప్రమాదం ఏర్పడుతుందనీ కూడా ఆయన పేర్కొన్నారు. హైద్రాబాద్ సిటీ డిస్ట్రిబ్యూటర్ల సంస్థ ఛేంబర్‌లో భోజనం కావడాన్ని ఆయన అభినందించాడు.

(పన్నును ఎగ్జిబిటర్లుకూడా కొంత భరించాలి అంటే సినిమా రేట్లను పెంచడమనే సూచనే అవుతున్నది. ఈ సూచనద్వారా ఫిలిం పరిశ్రమపై పడిన అదనపు పన్నును ప్రేక్షకులనుండి వసూలు చేయడానికి పరిశ్రమవారు ఆలోచిస్తున్నారన్నమాట)

కొత్త సంవత్సరానికి ఛేంబర్ కార్యకర్తలుగా యీ దిగువ వారు ఎన్నుకోబడ్డారు;

మహ్మదలీ కర్మాలీనాథానీ (రిల్ పాత్ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్-అధ్యక్షుడు), టి. సి. సంఘి సికింద్రాబాదులోని చక్రియా డిస్ట్రిబ్యూటర్స్ మేనేజర్ - ప్రథమ ఉపాధ్యక్షుడు), దావర్ హుస్సేన్ కాజీ (సిటీ అండ్ కో - ద్వితీయోపాధ్యక్షుడు). ఎ. కె. వెలువరాజ్ (సికింద్రాబాదులోని పూర్ణా పిక్చర్స్ మేనేజర్-గౌరవ కార్యదర్శి), జి. డి. దేశపాండే (రాజశ్రీ పిక్చర్స్ మేనేజర్-

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఏప్రిల్ 26 మంగళవారం

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం.వా, 8-30 హిందూస్థానీసంగీత పాఠం, 8.45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము పొదుపు ఉద్యమము నాటికనినీతి, 1-00 ఆంధ్రోని మాత్యూస్; వయొలిన్ 1-15బాపూరావ్ ఖయాల్ 1-30 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ.వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు 7-00 తె-వా, 7-15 మరాఠీ శ్రోతలకు సుగమ్‌సంగీత్ 7-30 సాహిత్యసందిని (విజయవాడ నుండి రిలే), 7-45 అప్ కాంట్రీ మిలామీ ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-50 ప్రసంగము (ఉర్దూ), 8-00 శ్రోతలు కోరిన పాటలు, 8-30 అంధోనీ మాత్యూస్: వయొలిన్, 8-45 బాపూరావ్: ఖయాల్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఇటీవల కర్నూలు నగరమున జరిగిన సంగీత కచేరీనుండి కొన్నిఘట్టాలు, 11-00 వాతావరణ సూచన,ప్రసారసమాప్తి

హైదరాబాదు-బి

ఇ.ఇ మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రరాబాద్ ఎ వలె 2-00 టి. జి. ఎస్. వీరరాఘవాచారి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, గ్రామస్థుల రేడియోగోష్ఠి చేవల పెంపకము! కావులలో, చెరువులలో పెంచదగిన చేపలరకాలు సంభాషణ చేపలకు వచ్చేరోగాలు, వాటి నివారణ రూపకము ప్రశ్నోత్తర వేదిక జానపద గేయము, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, విశేషాలేమిటి? చేయంగల విన్నపములు, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 విజయవాడ వలె, 8-15 హైద్రాబాదుఎవలె 9-15 టి. జి ఎస్. వీరరాఘవాచారి, 9-30 హైద్రాబాదు ఎ వలె. 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నేడే చూడండి.

భాస్కర్ ప్రొడక్షన్స్

మనోరమ

(తెలుగు)

తా॥ కృష్ణకుమారి— బాలయ్య- రమణారెడ్డి- సూర్యకాంతం-

జగత్ టాకీస్

సైదాబాద్.

ఆటలు: 6-15, 9-30 గం॥

విజయవాడ

357.1మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-35 వాద్య సంగీతము, 6-40 భక్తిరంజని: 7-00 తె-వా, 7-15 పాఠశాల మునిరత్నం: వయొలిన్, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా,8-30ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే). 1-00 పేరంటము స్త్రీలకార్యక్రమము గేయము రాగ జలధి రికార్డులతో కూర్చిన రూపకము కూర్పు: లత "శ్రోతల వేదిక" మంగళం, 1-30 పాఠశాల మునిరత్నం: వయొలిన్, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్య సందిని ప్రేమ-పెండ్లి రూపకము రచన: ఎ. జానకిరామ్, 7-45 మధ్యమ వ్యాయోగం (భాస) రేడియో అనుసరణ, నిర్వహణ పింగళి లక్ష్మీకాంతం, 8-15 లలిత సంగీతము, 8-30 కల్పలత-శ్రోతలు కోరిన పాటలు, 9-00 అం-వా, 9-15 అష్టపదులు: నిలయవిద్వాంసుడు, 9-30 ఆకాశవాణి వాద్యబృందం, 10-00 రామనాథపురం కృష్ణన్, 10-30 వాతావరణ సూచన,ప్రసారసమాప్తి

బలిష్ఠమైన ట్రేడ్ యూనియనిజం

ఆవశ్యకమని ముఖ్యమంత్రి ఉద్బోధ

హైద్రాబాద్, ఏప్రిల్ 24

అఖిల భారతీయ బ్యాంక్ ఉద్యోగుల పదకొండవ వార్షికోత్సవంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి (శ్రీ) డి. సంజీవయ్య. దేశంలో బలిష్టమైన ట్రేడ్ యూనియన్ ఉద్యమ నిర్మాణానికి బ్యాంక్ ఉద్యోగులు తోడ్పడ వలసిందిగా వారికి సలహా నిచ్చారు. ఈ రోజువరకూ కొందరు బ్యాంక్ అధికారులు పారిశ్రామిక న్యాయస్థానం వారి తీర్పులను అమలు పరచడం లేదు కాబట్టి ఈ యూనియన్ బలపడడం ఎంతైనా అవసరమన్నారు.

సాంత్వన చర్యల విషయంలో ప్రస్తుతం జరుగుతున్న జాప్యాన్ని తొలగించి సత్వర చర్యలు గైకొనేట్లు చూడాలన్నారు. ఈ విషయంలో తగు శ్రద్ధ వహించ వలసిన బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల కార్మిక మంత్రులపైన కలదన్నారు. ఈ పని వేగిరమే జరిగే వరకు కార్మికులలో విశ్వాసం కలిగించుట అసాధ్యమన్నారు.

ఉద్యోగులకు మంచి వేతనము లేనిదే బాగుగ పనిచేయరు కాబట్టి వారికి తగు ప్రతిఫలమిచ్చి తద్వారా దేశ శ్రేయస్సుకు పాటు పడాలని బ్యాంక్ అధికారులకు శ్రీ సంజీవయ్య సలహానిచ్చారు.

దేశ స్వాతంత్ర్యం కొన్ని హక్కులను కల్పించినట్లే కొన్ని బాధ్యతలను కూడా ప్రజలపైన మోపినదన్నారు. సమ్మెచేయుట కార్మికుల జన్మహక్కు అయినా వారు తమ కోరికలనుసాధించుకొనే విషయంలో ఇతర సాధనాలను ఉపయోగించనిదే ఈచర్యకు పూనుకోరాదన్నారు. నేడు దేశము నిర్మాణ కార్యక్రమాలలో నిమగ్నమై యున్నది కాబట్టి ఉద్యోగులంతాతమ కార్యనిర్వహణలో మనస్ఫూర్తిగ కృషి చేయాలన్నారు.

ఈసమావేశానికి అహ్వాన సంఘాధ్యక్షులైన డా॥ రాజబహదూర్ గౌడు, (ఎం. పి. తొలుత ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.

28 వ సంయుక్త వారము

శ్రీ ప్రొడక్షన్స్ వారి

శాంతి నివాసం

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య

కిగల్ ప్రేమ్ సుందర్ పూర్ణా

హైద్రాబాదు. నల్గొండ. ఖమ్మం. విశాఖపట్నం

ఆటలు: 6-00 మరియు 9-30 (Nima)

నేటి రాత్రి నేటి రాత్రి

పద్మినీ పిక్చర్స్ వారి

వీరపాండ్య కట్టబ్రహ్మన

(గేవాకలర్ లో) (తెలుగు)

తా॥ జెమినీ గణేశన్, ఎస్. వరలక్ష్మి, రాగిణి

చిత్రా - సికింద్రాబాదు

ఆటలు: 6-0 మరియు 9-30 గం॥

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

విజ్ఞానశాస్త్ర వికాసం

సూర్యుడి ఫొటోలు తీసిన గాలి గుమ్మటాలు

అమెరికన్ శాస్త్రవేత్తలు కెమెరాలనూ, టెలిస్కోపులను పెద్దబెలూన్లలో అంతరిక్షంలోనికి పంపించి అపూర్వమైన సూర్యగోళపు చిత్రాలను సేకరించారు.

ఈ పథకంలో ఉపయోగింపబడిన గాలిగుమ్మటాలు 81,000 అడుగుల ఎత్తుపరకూ వెళ్ళినవి. భూమికి 40,000 అడుగుల ఎత్తున వాతావరణంలోగల కల్లోల ప్రాంతం ట్రోపోపాజ్‌ను కూడా దాటివెళ్ళినవి. నక్షత్రాలు మొదలైన వాటినుంచి వచ్చే కాంతి కిరణాలు ఈ ప్రాంతంలోనే వక్రీకృతవి. ఉదాహరణకు నక్షత్రాలు మిణుకు మిణుకుమంటూ మనకు కనిపించటానికి కారణం ఈ ట్రోపోపాజ్ ప్రాంతమే.

ప్రపంచంలో కల్లా పెద్దదయిన మౌంట్ పాల్మర్ (కాలిఫోర్నియా) మీది 200 అంగుళాల దూరదర్శినితో అంతరిక్షాన్ని పరిశీలించినప్పటికీ చంద్రగ్రహ ఉపరిభాగంపై 180 అడుగుల దూరంకంటే తక్కువగా ఉండే ఏ రెండు బిందువులనుకూడా కనిపెట్టటం చాల అరుదుగా జరుగుతూ ఉంటుంది. భూమికి, చంద్రునికి మధ్య వాతావరణం అంటూ లేకుండా ఉంటే, దూరదర్శినిద్వారా మనం చంద్రమండలంలో 120 అడుగుల దూరానఉన్న ఏ రెండు బిందువులనైనా తేలికగా కనిపెట్టగలిగేవాళ్ళం.

... ...

అంధులకు నూతన గ్రంథాలు

అంగుడైన ఫ్రెంచి ఉపాధ్యాయుడు లూయీ "బ్రెయిల్" అంధులకు పనికివచ్చే లిపి కనిపెట్టి వందేళ్ళకుపైగా అయింది. ఈ లిపిలో ఉబ్బెత్తు చుక్కల మూలంగా గ్రుడ్డివారు వాటిని చేతి వేళ్ళతోతాకి చదువ వీలవుతుంది. ప్రపంచం అంతటా గ్రుడ్డివారికి ఇలా వ్రాసి చదివే అవకాశం లభించినందుకు వారి ఆనందానికి మేరలేదు.

కాని నిపుణులైన బ్రెయిలీ అనువాదకులు అరుదుఅవటంచేత బ్రెయిల్ పుస్తకాలు విరివిగా లభించటం కష్టమయింది. బ్రెయిలీ అనువాదంలో శిక్షణ పొందటానికి కనీసం రెండేళ్లయినా పడుతుంది.

బ్రెయిల్ లిపి నేర్పబడిన ఇంటర్నేషనల్ బిజినెస్ మిషిన్ 704 కంప్యూటర్ సహాయంతో బ్రెయిల్ పుస్తకాలను విరివిగా తయారు చెయ్యగలిగే శుభ సమయం త్వరలో రానున్నది.

ఈ విధానంలో బ్రెయిల్ లోనికి అనువదించబడే ముద్రిత గ్రంథాన్ని ముందుగా కంప్యూటర్లకు ఉపయోగపడేవి బి ఎమ్ పంచ్‌డ్ కార్డ్లలోనికి అనువదిస్తారు. పిమ్మట ఆ కంప్యూటర్ గంటకు 300 పేజీల పుస్తకం చొప్పున ఆ కార్డ్లను బ్రెయిల్ లోనికి మార్చి, బ్రెయిలీ పుస్తకాలు తయారయిన లోహ ఫలకాలపై ఉబ్బెత్తు అక్షరాలు ఆటోమాటిక్‌గా పడేటట్టు చేస్తుంది.

అమెరికాలో ఇంటర్నేషనల్ బిజినెస్ మెషిన్స్ కార్పొరేషన్ వారు ఈ బ్రెయిలీ అనువాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

అంధులకు చదివి వినిపించే నూతన యంత్రం

అంధులకు వివిధ విషయాలను చదివి వినిపింపజేసే ఒక యంత్రాన్ని అమెరికాలో పేటెంటు చేశారు. ఆ యంత్రం అక్షరాలను వెంట వెంటనే గుర్తించి ప్రతిదానికి ఒక విధమైన (సాంకేతిక) ధ్వనిచేస్తుంది.

అది వినిపించే ధ్వనుల్లో అక్షరాలు, మాటలు ఉంటవి. మోర్స్‌కోడ్‌లోని చుక్కల గీతల శబ్దాలను టెలిగ్రాఫిస్టులు ఏ విధంగా అవగాహన చేసుకోగలరో అదేవిధంగా ఆధ్వనులనువిన్న శ్రోతలు కూడా అర్థం చేసుకోగలరు.

అమెరికన్ మాజీ యుద్ధ సైనికుల సంస్థలో పనిచేసిన హాన్స్ ఏ. మాచ్ ఆ యంత్రాన్ని కనిపెట్టారు. రెండు ప్రపంచ యుద్ధాలలో కళ్లుపోయిన అనేక సైనికులు, నావికులకోసం చదివి వినిపించే యంత్రాలు కనిపెట్టాలని ఆ సంస్థ ప్రయత్నిస్తున్నది. ఒకచోట నుంచి మరొక చోటికి తీసుకెళ్లేటందుకు సులువుగా ఉంది, వేగంగా చదవగలిగిన, చౌక వెల యంత్రాన్ని కనిపెట్టే ప్రయత్నాల్లో ఆ మాచ్ యంత్రం ఒకటి.

... ...

మరి 75 సంవత్సరాల్లో పుట్టకురుపు నిర్మూలన

వచ్చే 75 ఏళ్లలో పుట్టకురుపు (కాన్సర్)వల్ల మరణాలు అంటూ లేకుండా మాసిపోవచ్చునని, న్యూయార్కు నగరంలో కాన్సర్, దానికి సంబంధించిన వ్యాధుల స్మారక కేంద్ర 75 వ వార్షిక సమావేశంలో డాక్టర్ పాల్ ఇ. స్టీనర్ తెలియచేశారు. ఫిలడెల్ఫియాలో కాన్సర్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో ఆయన సీనియర్ అధికారిగా పనిచేస్తున్నారు.

పుట్టకురుపు నిర్మూలన కాండలో బహుళ ప్రజానీకంగల ప్రాంతాల్లో ఆరోగ్యం, వ్యాధుల లక్షణాల శాస్త్రం ప్రముఖ పాత్ర నిర్వహిస్తుంది. ఈ శాస్త్రం మూలంగా పుట్టకురుపు రావటానికగల కారణాలు నిర్ణయించి, వాటి నిరోధానికి తగిన చర్యలు తెలుసుకోటానికి వీలవుతుంది.

మానవులకు పుట్టకురుపు వచ్చే కారణాలు ఫలానా అని నిర్ణయించటం, వాటిని నిర్ణయించిన పక్షంలో నిరోధక మార్గాలు అన్వేషించటంలో ఇంకా తేలవలసిన సమస్యలు కొన్ని ఉన్నవని డాక్టర్ స్టీనర్ అన్నారు.

సముద్ర గర్భంలో పరిశీలనలు

జరిపేటందుకు తాబేలు పడవ

150 అడుగులకు మించిన లోతుగల చోట్ల పరిశీలించేటందుకు ఒక జలాంతర్గామన "పళ్ళా"న్ని (సాసర్)ను తయారుచేసి, విజయవంతంగా పరీక్షించి చూచామని అమెరికన్ భూగోళ సంఘంవారు తెలియజేశారు. పోర్టోరికో కోస్తా వెంబడి సముద్ర గర్భంలో 95 నిముషాలసేపు ఈ వర్తుల జలాంతర్గామిలో పయనించి పరీక్షించారు.

ఆ సొసైటీ సమకూర్చిన నిధితో 6న్నర అడుగుల వ్యాసం, 5 అడుగుల ఎత్తుగల ఆ "సాసర్"ను నిర్మించారు. ఉక్కుతో తయారు చేయబడిన ఆ పళ్ళెం సముద్రగర్భంలో రెండు నీటి జెట్ల మూలంగా నడుస్తుంది.

దానిలో నడిపే పైలట్, ఒక పరిశీలకుడు బోర్లగా రబ్బరు పరుపుపై పడుకొని రెండు గుండ్రని ప్లాస్టిక్ కిటికీలద్వారా బయట వాటిని పరిశీలిస్తారు. మూవీ కెమెరాకోసం వేరే కిటికీ ఏర్పాటు చేయబడింది. చేపలు మొదలైన వాటిని పట్టుకొనేటందుకు హైడ్రాలిక్ సదుపాయంతో పనిచేసే ఒక "పంజా" కూడా దానిలో ఉన్నది.

ఆ జలాంతర్గామి "రెండు పరిశీలన క్షేత్రాలుగల పెద్ద తాబేలు" లాగ ఉంటుందని భూగోళ సంఘంవారు అన్నారు.

... ...

గంటకు 2 వేల మైళ్ళ వేగంతో పయనించే ప్రయాణిక విమానాలు

గంటకు 1500 మొదలు 2000 మైళ్ళ వేగంతో పయనించే ప్రయాణీకుల విమానాలు తయారు చేయటానికి "అసాధ్యమైన సాంకేతిక సమస్యలు" ఏమీ లేవని అమెరికన్ నేషనల్ ఎయిరో నాటిక్స్‌స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా)కు చెందిన పరిశోధకులు తెలియజేశారు.

అలాంటివిమానాలు న్యూయార్కు నుంచి లండన్‌కుగానీ లేదా ప్యారిస్‌కు గానీ రెండు, రెండున్నర గంటలలో పయనించగలవు.

గంటకు 580 మైళ్ళ వేగం మేరకు నిరపాయకరంగా ప్రయాణం చేయగలిగిన నేటి ప్యాసెంజర్ జెట్ విమానాలవలె అవికూడా పనిచేయగలవని వారు అన్నారు.

గంటకు 2000 మైళ్లు వెళ్ళగలిగే జెట్ లైనర్లు రావడానికి తొలిప్రయాణం వలన కొంత ఆలస్యమవవచ్చునేమోకాని ఒకసారి కనుక అవి పయనించ ప్రారంభిస్తే "చరిత్రలో అత్యధికవేగం అందుకొన్న ప్రయాణీక విమానాలు" కాగలవు.

... ...

అతిఉష్ణంలో పదార్థాలను పరిశీలించేటందుకు సౌరకొలిమి

ఉష్ణాన్ని 7000 ఫారన్‌హీటు డిగ్రీలవరకూ తక్షణం హెచ్చించగల ఒక సౌర కొలిమిని ఒక అమెరికన్ సంస్థ తయారుచేసింది. చౌకగాలభించే ఈ కొలిమిని అత్యధికోష్ణానికి తట్టుకోగల లోహాలు, పదార్థాలను పరీక్షించి విడమర్చే అత్యధిక ఉష్ణస్థితి పరిశోధనలలో ఉపయోగిస్తారు.

ఈ 2,200 పౌన్లకొలిమిని 4చక్రాలతో నడిచే ఒక ఎత్తు పలకపై బిగించి, ఒక ఎలక్ట్రానిక్ ట్రాకింగ్ విధానంతో సూర్యకిరణాల వైపు త్రిప్పుతూంటారు. వాల్టుహామ్ (మేసచుసెట్స్)లోని వాల్టుహామ్ ప్రెసిషన్ ఇన్‌స్ట్రుమెంట్ కంపెనీ ఈ కొలిమిని తయారుచేసింది.

... ...

విద్యుచ్ఛక్తిని యంత్రశక్తిగా మార్చే నూతన పరికరం

విద్యుచ్ఛక్తిని యంత్రశక్తిగా అనువదించే ఒక నూతన పరికరాన్ని అమెరికాలో రిపబ్లిక్ ఏవియేషన్ కార్పొరేషన్ తయారుచేసింది. లోహాలను మెత్తబుల్లుగా నొక్కే యంత్రంలో దానిని ఉపయోగించాలని ఆ సంస్థ యోచిస్తున్నది.

నీటిలోనికి విద్యుచ్ఛక్తిని "షూట్" చేయటం మూలంగా ఆ పరికరం పనిచేస్తుంది. తత్ఫలితంగా "నీటిలో పిడుగు" పుట్టి 60% అశ్వశక్తితో లోహాన్ని "మెత్తబుల్లు"గా వంచివేయగలదు. ఈ పనిచేయటానికి ప్రస్తుతం వాడుకలోవున్న యంత్రాల ఖరీదులో ఈ నూతన పరికరంగల కొత్తయంత్రం వెల పదోవంతు మాత్రమే అవుతుందని ఆ సంస్థవారు తెలియచేస్తున్నారు.

... ...

అణువిద్యుచ్ఛక్తి చవకగా లభించే అవకాశాలు

1965, 1970 నాటికి అణు-విద్యుదుత్పాదన యంత్రాలు జనింపచేసే విద్యుచ్ఛక్తి చవకగా లభించవచ్చునని ప్రముఖ అమెరికన్ అణుశాస్త్రవేత్త డాక్టర్ వాల్టర్ హెచ్. జిన్ తెలియజేశారు. అమెరికన్ అణు సంస్థకుచెందిన ఆర్గాన్ నేషనల్ లేబరేటరీ డైరెక్టరుగా ఎన్నో సంవత్సరాలనుంచి ఆయన పనిచేస్తున్నారు.

ప్రస్తుతం నిర్మాణంలోవున్న అణు విద్యుదుత్పాదక యంత్రంనుంచి తయారయ్యే విద్యుచ్ఛక్తి ఒక కిలోవాట్ గంటకు 10 నుంచి 14 మిల్స్‌వరకూ గిట్టనప్పుడనీ, పెద్ద పెద్ద ఫ్యాక్టరీలయితే 9 మిల్స్‌కు గిట్టే అవకాశం ఉన్నదనీ డా॥ జిన్ అన్నారు. మిల్ అంటే సెంటులో పదోవంతు.

అమెరికాలో బొగ్గు మొదలగు ఇంధనాలు ఉపయోగించి ప్రస్తుతం తయారవుతున్న విద్యుచ్ఛక్తి సగటున 7.4 మిల్స్ ఖరీదు అవుతున్నదని కూడా ఆయన చెప్పారు.

సాంకేతికముగా ప్రస్తుతం కానవస్తున్న అభివృద్ధి మూలంగా అణువిద్యుచ్ఛక్తి ధర తగ్గవచ్చుననీ, అయితే అవి ఎంతవరకు తగ్గుతుందో ఇప్పుడు చెప్పటం కష్టమనీ ఆయన అన్నారు.

... ...

తీగెలు లేకుండా ఎలక్ట్రిసిటీని ప్రవహింపజేసే పద్ధతి

ఎలక్ట్రిసిటీని ఒక చోటి నుంచి మరొక చోటికి తీసుకుపోవాలంటే తీగెల (ట్రాన్స్మిషన్ లైన్లు) అవసరమని అందరికీ తెలిసిన అనుభవం. అయితే అట్లా తీగెలతో పని లేకుండా విద్యుచ్ఛక్తిని ఒక చోట నుంచి మరొక చోటికి ప్రవహింపజేయటము సాధ్యమా అని శాస్త్రజ్ఞులు గత 50 సంవత్సరాలుగా కలలు కంటున్నారు. ఆ కలలు యిప్పటికి నిజమైంది.

అమెరికాలో మేసచుసెట్సు రాష్ట్రములో వాల్తామ్ నగరంలో ఉన్న రేతియన్ కంపెనీ ఒక విప్లవాత్మకమైన హై ఫ్రీక్వెన్సీ, హై పవర్ మైక్రో వేవ్ ట్యూబ్‌ను రూపొందించింది. ఈ పరికరం అట్లా విద్యుచ్ఛక్తిని ఒక చోటు నుంచి మరొక చోటికి ప్రసరింపజేయడానికి పనికి వస్తుంది. మైక్రో వేవ్ అంటే, రేడియో షార్టువేవ్ (తరంగాలు) లలో అతి తక్కువ తరంగ పరిమాణం గల షార్టువేవ్ అన్నమాట. ఈ వేవ్‌ల ద్వారా పెన్సిల్‌వంటి కిరణాల రూపంలో విద్యుచ్ఛక్తిని ప్రసరింపజేయవచ్చును.

రేతియన్ కంపెనీ కనిపెట్టిన పరికరాన్ని "ఆంప్లిట్రాన్" అని పిలుస్తున్నారు. ఈ ఆంప్లిట్రాన్ ఒక పబ్లిక్ యుటిలిటీ కంపెనీ యివ్వగల విద్యుచ్ఛక్తి అంతటినీ 80 శాతం దాకా సమర్థతతో మైక్రో తరంగ శక్తిగా మార్చగలుగుతుంది. కనుక ట్యూబ్‌లలో వేడిగా విడిపోయేది చాల కొద్ది.

1959లో కనుగొన్న ముఖ్యశాస్త్ర రహస్యాలలో ఇదొకటి. దీనివల్ల శీతలీకరణ విషయంలో ఇదివరకటికంటే సమర్థంగా పనిచేసే పరికరాలను తయారు చేయవీలవుతుంది. ఈ "ఆంప్లిట్రాన్" శక్తినీ, కొత్త శీతలీకరణ పద్ధతులను మేళవించి ఇదివరకటికంటే 20 మొదలు 100 వరకు శక్తిపరిమాణాలు కల్గిఉండే ట్యూబులను నిర్మించవచ్చునట.

చౌకగా స్టెయిన్‌లెస్ స్టీల్ తయారీపు

అల్యూమినమ్‌తో పలుచనికోటింగ్ వేసి కార్బన్ స్టీల్‌నిగాని, తక్కువ రకం ఎల్లాయ్ స్టీల్‌నిగాని, స్టెయిన్‌లెస్ స్టీల్‌గా చేయవచ్చునని అమెరికన్ పరిశోధకులు కనిపెట్టారు. ఎక్కువ ఉష్ణోగ్రతవల్ల నల్లబడిపోకుండా చేయటానికి ఇది ఉపకరిస్తుందని స్టాండర్డ్ ఆయిల్ కంపెనీ శాస్త్రవేత్త ఒకరు అమెరికన్ పెట్రోలియమ్ ఇన్‌స్టిట్యూట్ సమావేశంలో తెలిపారు.

ఉక్కు, ఇనుడి, తుప్పు వాగం, అల్యూమినమ్‌వంటి లోహాలతో పోటీ పడగల కొత్తరకం ప్లాస్టిక్ సదా స్థానాన్ని అమెరికాలో ఇప్పుడు తయారు చేస్తున్నారు.

ఇది చాల గట్టిగా ఉంటుంది. ఇ. ఐ. డ్యూపాంట్ డీ నెమోర్స్ అండ్ కంపెనీ తయారుచేసిన ఈప్లాస్టిక్‌ని "డెలిన్" అని పిలుస్తారు. దీనిని కనుగొనడానికి చాలా సంవత్సరాలపాటు పరిశోధన జరిగింది.

డెలిన్ బలమూ, వంగకుండా ఉండే గుణమూ, దాని ప్రత్యేక లక్షణాలని డ్యూపాంట్ కంపెనీ నొక్కి చెబుతున్నది. దాని మాలిక్యూళ్ళ నిర్మాణపుతీరే అందుకు కారణమని ఆ కంపెనీ తెల్పింది. దీనిని కరగటానికి వీలున్నది గనుక, దీనితో యే ఆకారంలో కావాలనుకుంటే ఆ ఆకారంలో పోత పోయవచ్చును. చాల రంగులలోకూడా యీ డెలిన్‌ను తయారు చేయవచ్చును. రిఫ్రిజిరేటర్ తలుపు పిడిగా యిది బాగా పనికివచ్చింది. ఇంకా కారు సామాన్లు పెట్టెలు చేయటానికి, మరి అనేక వస్తువులు చేయటానికి కూడా యిది పనికివస్తుందని రుజువు అయింది. ఇది చాల లోహాలను తీసి అవతల పెట్టగలదనుకొంటున్నారు. కారు బిడి భాగాలు చేయటానికి, విద్యుత్ పరికరాలకు యీ ప్లాస్టిక్ పనికి రావచ్చునట.

ఇంకా దీనితో కార్బురేటర్ భాగాలు, గీర్లు, చేరింగులు, బుషింగులు, కెమెరాలు, గొట్టాలు ఎన్నో వినిమయ వస్తువులు తయారు చేయవచ్చునంటున్నారు.

"ఫ్లూ" వ్యాధి నిరోధానికి అల్ట్రా వైలెట్ కిరణాల ఉపయోగం

ఆస్పత్రులలోనూ, ఫ్లూ వచ్చిన రోగులున్న ఇళ్ళలోనూ ఆ వ్యాధి ఇతరులకు వ్యాపించకుండా చేయటానికి ఇకమీదట డాక్టర్లు ఒక కొత్త పద్ధతిని అనుసరించవచ్చును. అట్లాంటా (జార్జియా రాష్ట్రం) లోని ఎమరీ యూనివర్సిటీ వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ రాస్ మెక్‌లీన్ చెబుతున్న దానినిబట్టి "ఫ్లూ" రోగులున్న గదులలో పైభాగపు వాతావరణాన్ని అల్ట్రా వైలెట్ కిరణాల మయం చేసి ఫ్లూ క్రిములు ఇతరులకు వ్యాపించకుండా చేయవచ్చును.

ఇటీవల జరిగిన అమెరికా నేషనల్ ట్యూబర్‌క్యులోసిస్ (క్షయవ్యాధి) అసోసియేషన్ సమావేశంలో డాక్టర్ రాస్ 1957-58 లో ఆసియా ఫ్లూ వ్యాపించిన సందర్భంలో కాలిఫోర్నియా ఆస్పత్రిలో జరిపిన ఒక పరిశోధన గురించి తెలిపారు. ఇర్రిడియేట్ చేసిన అంటే అల్ట్రా వైలెట్ కిరణాలతోనింపిన ఒక భవనంలో 177 మందిలో ఒకరికి మాత్రమే ఫ్లూ వచ్చిందట కాగా అట్లాచేయని గదులలో 200 మందిలో 41మందిచొప్పున ఈ వ్యాధి వ్యాపించిందట.

మిస్సమరీ శిబిరానికై ప్రధానిచే రు. 2వేల విరాళం

తేజ్‌పూర్, ఏప్రిల్ 24

మిస్సమరీ శిబిరంలో ఉంటున్న టిబెటన్ శరణార్థుల పిల్లల సంక్షేమానికిగాను ప్రధాని శ్రీ నెహ్రూ ప్రధాని సహాయతా నిధి నుండి 2వేల రూపాయలు విరాళమిచ్చారు. అస్సాం పర్యటన సందర్భంగా యీ నెల 16న నెహ్రూ యీ శిబిరాన్ని సందర్శించారు.

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(వ్యవస్థాపన : 1906)

అనుమతిపొంది జారీ చేయబడిన చందా పెట్టుబడి	...	రు. 5,50,00,000
చెల్లించబడిన పెట్టుబడి		రు. 3,00,00,000
రిజర్వు నిధులు		రు. 3,10,00,000

ప్రధాన కార్యాలయము: మహాత్మాగాంధీరోడ్, ఫోర్టు, బొంబాయి. దేశంలో అన్నిచోట్ల, ముఖ్య కేంద్రాలలోను శాఖలు గలవు.

ఇతర దేశాలలో ఉన్న శాఖలు:

లండన్-17. మూర్‌గేట్, లండన్ ఇ సి. 2.
ఏడెన్, దార్-ఇస్-సలామ్. జింజా, కంపాలా-కరాచీ, మొంబాసా, నైరోబి, ఒసాకా, సింగపూర్, టోకియో
ప్రపంచమంతటా కరెస్పాండెంట్లు గలరు.

-: డైరెక్టర్లు :-

సర్ కోవస్‌జీ జహాంగీర్, బారోనెట్ జి. బి. ఇ. కె. సి. ఐ ఇ. చైర్మన్
శ్రీ ఎ. డి. షరాఫ్, వైస్‌చైర్మన్ — శ్రీ మదన్ మోహన్ మంగళ్‌దాస్
శ్రీ అంబాలాల్ సారాభాయ్ — శ్రీ ఎన్. కె. పెటిగరా
శ్రీ రాంనివాస్ రాంనారాయణ్ — శ్రీ జగ్ మోహన్ ప్రసాద్ గోయంకా
శ్రీ భగవాన్‌దాస్ సి. మెహతా — శ్రీ జయసింహ విఠల్‌దాస్
శ్రీ కృష్ణరాజ్ ఎం. డి. తాకర్‌సే — శ్రీ గిరిధర్‌లాల్ మెహతా.

* సేవింగ్స్ బ్యాంక్ ఎక్కౌంట్లమీద వడ్డీ సంవత్సరమునకు 2½%
* ఫిక్స్‌డ్, పార్టు డిపాజిట్స్, డిపాజిట్స్-నోటీసు మీద సమంజసమైన నిబంధనలపై తీసుకొనబడును.
* ఆకర్షణీయమైన రేట్లపై మూడు, ఐదు సంవత్సరాల క్యాష్ సర్టిఫికెట్లు జారీచేయబడును.
* వివిధ సైజులలో సేఫ్ డిపాజిట్ లాకర్లు దొరకగలవు.

అన్ని విధములైన బ్యాంకింగ్ వ్యాపారములు చేయబడును.
దయచేసి దర్యాప్తుచేయండి: హైద్రాబాద్ (ద) శాఖ: 4-3-329, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్. ఫోన్: 4093

ఎం. ఎస్. ఖేస్‌వాలా, ఏజంటు, హైద్రాబాద్. — టి. ఆర్. లాల్‌వానీ, జనరల్ మేనేజర్.

(A. A.)

టెండరు నోటీసు

చిత్తూరుజిల్లా పలమనేరు సమీపమునునున్న గవర్నమెంట్ లైవ్‌స్టాక్ ఫారం సూపరెంటు సదరు ఫారమునకు రాగిగడ్డి, వరిగడ్డి 31-3-61 వ తేదీతో అంతమగు సంవత్సరమునకు సప్లయిచేయుటకు సీలువేయబడిన టెండర్లను 10-5-60 తేదీ సాయంత్రము 2 ఘంటలవరకు కోరుచున్నారు

టెండరు వేయదలచినవారు దరఖాస్తు ఫారము, యితర వివరములను సదరుఫారం సూపరింటెండెంటు ఆఫీసునుండి రూ. 5-10 న. పై. లను డబ్బు రూపమునగాని మనియార్డరుద్వారాగాని చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారముయొక్క డబ్బు వాపసు యివ్వబడదు మరియు టెండరు ఫారములు మరియొకరికి చెల్లనేరవు.

పి. కృష్ణారెడ్డి,
సూపరింటెండెంటు,
గవర్నమెంట్ లైవ్‌స్టాక్ ఫారం, పలమనేరు.

నేటిరాత్రి నేటిరాత్రి

మీరు వూహించలేనట్టి కథాంతముగల అద్భుత చిత్రము.

ముఖ్య స్టార్సు వారి:

బ్యాంక్ మేనేజరు

తా: కామినికౌషల్, శేఖర్, కె. యన్. సింగ్, మినూముంతాజ్, లేటు రాధాకృష్ణ.

ప్రభాత్ & అలంకార్

హైదరాబాదు. సికింద్రాబాదు.

ఆటలు: 6-30 మరియు 9-30 గం॥

(Trupix) —జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి

గోయల్ సినీ కార్పొరేషన్ వారి:

నయారాహా

తా॥ అశోక్‌కుమార్, గీతాబాలి, నాజిర్ హుస్సేన్, అనూప్‌కుమార్, సుభాకోతె,

గోలకొండ గ్రంథాలయములు

మన వైదేశిక విధానము:-

రచన: మామిడిపూడి వేంకట రంగయ్య, తెలుగువిద్యార్థి ప్రచురణలు, మచిలీపట్నం వారి ప్రచురణ 50 పేజీలు, వెల 60 న. పై.

ప్రఖ్యాత రాజకీయాచార్యులు శ్రీ మామిడిపూడి వేంకటరంగయ్య గారు యీ లఘు గ్రంథంలో మన వైదేశిక విధానపు నిర్వచనాన్ని, ఆంతర్యాన్ని సులోధం కావించారు. "ప్రతి దేశము దాని భద్రతకు దాని శ్రేయస్సుకు ఏ విధానము అనుకూలముగా ఉండునో ఆ వైదేశిక విధానమును అనుసరించడం ధర్మము" అని ఆయన నిర్వచించారు. మనవిధానాన్ని తాటస్థ్య విధానం అని ఎందుకంటున్నారో ఆ వైఖరి ఎట్టిదో కూడా ఆయన స్పష్టపరిచారు. ఈ పుస్తకంలో చైనా దురాక్రమణ పరిస్థితులను సమూలముగా చర్చించడము జరిగింది. భారతదేశము వల్ల తనకు కలిగే మేళ్ళనుకూడా నిర్లక్ష్యముచేసి చైనా కొద్దిపాటి స్వార్థానికి కాక విశాల సామ్రాజ్య వాద తత్వాన్ని ప్రదర్శిస్తున్నదని రచయిత నిరూపించారు.

వయస్సున కనుగుణమయిన ఆహార నియమాలు ఎలా అవసరమో పరిస్థితుల కనుగుణమయిన వైదేశికవిధానం కూడా అవసరమంటూ రచయిత ఇలా ప్రతిపాదించారు. "చైనా యొక్క శత్రుత్వం పాకిస్తాన్ శత్రుత్వం వంటిదికాదు. దానినెదుర్కొనుటకు కావలసినంత రక్షణబలం మనకు ప్రస్తుతము చాలిలేదు. ఆ బలమును వెంటనే సమకూర్చుకొనవలసి ఉన్నది. మనదేశములో జనసంఖ్య అతి బహుళముగ నుండుటచేత సైనికసంఖ్యనుబలపరచుకొనుటలో ఇతరుల సహాయమును మనమపేక్షించ వలసినదిలేదు. కాని సైనిక పరికరములను సంపాదించుటలో ఇట్టి సహాయము అవసరమగుచున్నది. దానికిగాను అమెరికా బ్రిటన్‌లతో ప్రత్యేక ఒడంబడిక చేసుకొనుట తప్ప మార్గాంతరము లేదు".

ఈ సూచన భారత ప్రభుత్వానికి నసేమిరా ఇష్టము ఉండదు. కాని పరిస్థితుల లోతుపాతులుపూర్వాపరాలూ చర్చించి ఆచార్యులు యీ సూచన చేశారు.

నారాయణ శతకం

రచన: శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు, శ్రీ గోదాగ్రంథమాల, శ్రీమన్నారాయణపురం, ఉల్లిపాలెం పోస్టు, దివితాలూకా, కృష్ణా జిల్లావారి ప్రచురణ. వెల తెలియదు.

ఇది గోదాగ్రంథమాల చతుర్థ పుష్పం. ఈ గ్రంథమాలద్వారా భక్తి గ్రంథాలు ప్రచురించబడుతున్నాయి. ప్రస్తుత శతక కర్తలు ఆలిండియా రేడియో నిలయవిద్వాంసులైన సంగీత విద్వాంసులుకూడా. చక్కని సంస్కృత విద్యాభిజ్ఞత ఉన్నందున యీరచన పరిపుష్టముగా సాగింది. పద్యము నడక భావబంధు రంగాభక్తి సమున్మిషితముగా ధారావాహికంగా సాగింది.

రెండుదాహరణలు-

మును సుగ్రీవునకున్, విభీషణునకున్
మోదమ్ముతో ధర్మపు
త్రునకున్ నీవుధరాధిపత్యమీడు
టల్ తోయి యంగ రానట్టి వా
ర్యనుతా! తావకపాద భక్తియను
సామ్రాజ్యమ్మునన్ పట్టభ
ద్రునిగా నన్నొనరించు మానసము
లేదోనీకు నారాయణా!

సర్గాదిత్రయకారి! సూరినివహోత్సైర్గీయ మానప్రథా
వర్గీభూతసమస్తభద్రగుణ! దివ్యచ్ఛంఖ
చక్రాది సం
సర్గ ప్రాజ్యమరీచి నిర్జిత వివస్వ
చ్ఛంద్ర మోమండలా!
స్వర్లోకస్తటినీ ప్రసూతిగృహ పత్
పంకేజ! నారాయణా!

భక్తి, పాండిత్యము, కవితాధారముప్పిరి గొన్న శతకమిది.

టిబెట్ విప్లవం:

నెహ్రూ తాత్త్వికబోధన

ఇది మే 6 (1959) నాటి పీపుల్స్ డెయిలీ పత్రిక సంపాదకవర్గ వ్యాసం. విశాలాంధ్ర ప్రచురణాలయమువారి ప్రచురణ. 31న. పైలు.

"టిబెటు చైనాలోని ఒక రాష్ట్రం కాదన్నమాట వాస్తవమే. రాజ్యాంగ చట్టములోను చట్టరీత్యానుఒకరాష్ట్రానికి ఇవ్వబడ్డ వాటికంటె ఎక్కువ అధికారాలూ విధులూ కలిగినట్టి స్వపరిపాలిత రాష్ట్రము" అని పేర్కొంటూనే యీవ్యాసములో సంపాదకవర్గంవారు కమ్యూనిస్టుపార్టీకి చైనా పట్లగల సానుభూతిని ఇలా వ్యక్తము చేశారు: "చైనా - టిబెటు వ్యవహారాల్లో ఇండియా జోక్యము కలుగజేసుకున్న సందర్భాలనుచూస్తే ఇండియా ప్రభుత్వానికి టిబెట్టును ఆక్రమించుకోవాలన్న కోర్కె ఉన్నట్లుగాని లేదా టిబెట్టును పేరుకుస్వతంత్ర దేశముగా నిలబెట్టాలని కోర్కె ఉన్నట్లుగాని కనిపిం దు. కాని చైనా మాత్రము తన భూభాగమే అయిన టిబెట్టుపై తనసార్వభౌమాధికారాన్ని చలాయించ వీలులేకుండా నిజముగా అడ్డుపడ ప్రయత్నిస్తున్నదని కలిగేగానే అర్థమౌతున్నది."

ఇలా పచ్చివెలగకాయ గొంతున పడ్డట్లు పాముచావకుండా కట్టెవిరుగకుండా ఉండేపద్ధతి వాదం ఈ వ్యాసములో పొందుపరచ బడింది. మరి కమ్యూనిసు పార్టీకి మన దేశములో పట్టినదుర్దశ అటువంటిదే. ప్రజలనోరు నొక్కుతు లే, పార్టీ విశ్వాసపాత్రత హెచ్చరిస్తుంటే మధ్యేమార్గంగా వాదిస్తున్న కమ్యూనిస్టుల ధోరణికి యీ వ్యాసం ఒకనిదర్శనం. అయినా ఒక పాలు చైనావైపే వ్యాసం మొగ్గు చూపిస్తున్నది.

శ్రీ త్యాగరాజారాధనోత్సవపు సావనీర్

ఢిల్లీ కరోల్ బాగ్‌లోగల ఆంధ్ర సంఘంవారు జనవరి 30, 31వ తేదీలలో జరిపిన త్యాగరాజారాధనోత్సవాల సందర్భంగా యీ సావనీర్ ప్రకటించబడింది. శ్రీమతి వాణీబాయి రాంవ్రాసిన "భక్తుడు త్యాగరాజు" శ్రీ కె. వాసుదేవశాస్త్రి వ్రాసిన "త్యాగరాజుసైపుణ్యం", శ్రీ విస్సా అప్పారావు రచించిన "ఆంధ్ర వాగ్గేయకారులు", శ్రీ ఎ. ఎ. రామం వ్రాసిన "కవి త్యాగరాజు", శ్రీ పి. సాంబమూర్తి వ్రాసిన "సంగీత శిలాస్తంభాలు", శ్రీ నళినీకుమార్ వ్రాసిన "మానవాతీతుడు" అన్న లఘువ్యాసాలు ఇందు వున్నాయి. సావనీర్ ఆంగ్లంలో ప్రచురించబడింది.

NB ELITE MERCHANT

నీలకంఠం బాలకిష్టయ్య

కోఠి, సుల్తాన్ బజార్

చేనేత చీరలు మరియు మల్లు బట్టలకు ప్రఖ్యాత కేంద్రము

A.A.

6 వ సంయుక్త వారము

చిత్రవిచిత్ర సన్నివేశాలతో ప్రేక్షకులను అనుక్షణం హర్షపుల కాంతులను చేసే అమరగాథ.

కౌశలాంగ

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, శ్రీరంజని, రాజసులోచన, ఎస్.వి.రంగారావు, రేలంగి, లింగమూర్తి,

దీపక్

హైద్రాబాదు.

ప్యారడైజ్

సికింద్రాబాదు.

ఆటలు: 5-45, 9-30 గం॥

—నవయుగ రిలీజ్.

(Nima)

4 వ సంయుక్త వారము

డీలక్స్ ఫిలిమ్స్

'అప్నా హోఫ్ జగన్నాథ్'

(హిందీ)

తా: కిశోర్‌కుమార్, సయీద్‌ఖాన్, నజీర్‌హుస్సేన్, నవితాచటర్జీ, రషీద్ ఖాన్, లీలాచిట్నీస్.

జమ్‌ఖుద్ మహల్

హైద్రాబాద్.

అజంతా

సికింద్రాబాదు.

ఆటలు: 6-15 మరియు 9-30.

—నవయుగ విడుదల.

(Trupix)

తండ్రిచే కుమారుని హత్య

ఒంగోలు, ఏప్రిల్ 24

ఒంగోలు తాలూకాలోని నిడమలూరు గ్రామమునకు చెందిన ఒక వ్యక్తి తనకున్న వివిధ అనుమానములవలన తన కొమారుని (ఐదునెలలు) యీ నెల 14 వ తారీఖున బావిలోపడవేసినట్లు తెలియుచున్నది. శవము 15 వ తారీఖున కనుగొనబడెను. శ్రీ కె. వి. ఆనందరావు (సబ్-ఇన్‌స్పెక్టరు, టంగుటూరు) నేరస్థుని అరెస్టుచేసిరి. శ్రీ కె. యస్. శ్రీనివాసన్ (ఐ. పి. యస్.) హత్య జరిగిన స్థలమును చూచిరి.

ఒంగోలు పురపాలక సంఘ సమావేశము

శ్రీ వరదా నారాయణరావు (మునిసిపల్ చైర్మన్) అధ్యక్షతను జరిగిన అత్యవసర పురపాలక సంఘ సమావేశములో, ఒంగోలుకు యిచటి నీటి కరువు దృష్ట్యా తీసుకొని రాబడిన నాగార్జునసాగర్ నీటి టాంకరుం నెలకు రు. 3000 లు ఖర్చుల కుకిద మంజూరుచేసిరి.

మరికొన్ని నీరు నిల్వచేయు తోట్ల నిర్మాణమునకు, రు. 3980/- మంజూరు చేయబడెను. నాగార్జునసాగర్ టాంకరుకు తోడుగా, మరికొన్ని నీరు సప్లయిచేయు చిన్న టాంకర్లకు అగు ఖర్చును కౌన్సిల్ వారు రు. 300/- మంజూరుచేసిరి.

1959-60 లోని మిగిలిన బడ్జెట్టులను 1960-61 లకు నూతన బడ్జెట్టులను వివిధ తీర్మానములతో ఏకగ్రీవముగా ఆమోదించబడెను. (ప్ర. వి.)

"హుమాయూన్ నామా"

మధ్యయుగపు భారదేశ చరిత్రకు అమూల్య మూలాధారం

మాస్కో, ఏప్రిల్ 24

1959 చివరిలో సోవియటు దేశ విజ్ఞానశాస్త్రపరిషత్తుకు చెందిన ప్రాచ్య విద్యాధ్యయనసంస్థ "హుమాయూన్ నామా" అనే గ్రంథాన్ని పర్షియన్ భాషనుండి ఉజ్బెక్ భాషలో వ్యాఖ్యాన సహితంగా అనువదించి ప్రకటించింది. పదహారవశతాబ్దానికి చెందిన యీగ్రంథంలో భారతదేశములోని మొట్టమొదటి మొగల్ రాజులచరిత్ర ఉన్నది.

వాస్తవప్రతిరూపంలో పర్షియన్ భాషలో ఉన్న యీగ్రంథాన్ని జహీరుద్దీన్ బాబర్ కూతురు గుల్బదన్ బేగం వ్రాసింది. ఈమె అప్పటి సంఘటనలను స్వయంగా చూడడమే గాక, కొన్నిటిలో స్వయంగా పాల్గొన్నది. అందువల్ల యీమెవ్రాసిన విషయాలకు చరిత్రదృష్ట్యా గొప్ప ప్రాముఖ్యం ఉన్నది. "అక్బర్ నామా" అన్న పేరుతో ప్రఖ్యాత మొగల్ చరిత్రకారుడు అబ్దుల్ ఫజల్ ఆలనీ అక్బర్ చరిత్రను వ్రాస్తున్న సందర్భంగా అక్బర్ ఆదేశాన్ననుసరించి గుల్ బదన్ బేగం యీ స్మృతులను గ్రంథస్థంచేసిందని తెలుస్తున్నది.

బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న "హుమాయూన్ నామా" ప్రతిలో 83 పుటలే ఉన్నాయి. కాని ప్రాచ్య విద్యాధ్యయన సంస్థలో ఉన్న ప్రతిలో 176 పుటలున్నాయి.

భారతదేశంలోని మొట్ట మొదటి మొగల్ చక్రవర్తి కాలంనాటి చారిత్రక, ఆర్థిక పరిస్థితులు ఇందులో వివరింపబడ్డాయి ఆనాటి భారత ప్రజల జీవితవిలువలను గురించి, ఆచారాలను గురించి యీ గ్రంథం ద్వారా తెలుసుకోవచ్చును.

రాజదర్బారుకు సన్నిహితురాలు కావడంవల్ల గుల్బదన్ బేగం అప్పటి విషయాలను గురించి వివరంగా వ్రాయగలిగింది ప్రభుత్వనాయకులగురించి, ప్రముఖుల గురించి అనేక వివరాలనిచ్చింది తూర్పు ముస్లిం దేశాల చరిత్రలో మనకు అనేకమంది కవయిత్రుల పేర్లు కనబడతాయి. కానిముస్లిం స్త్రీలెవరూ గుల్బదన్ బేగంలాగ క్లిష్టమయినరాజకీయ సంఘటనలనుగురించి వ్రాసినట్లు మాత్రం కనబడదు.

—

శ్రీమద్రామాయణ విశేషాలనుగూర్చి ఉపన్యాసగోష్ఠి

హైద్రాబాద్, ఏప్రిల్ 24

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయములో 17 వ తేదీనుండి నేటి వరకు బందరు నివాసస్థులు శ్రీహరి హనుమచ్ఛాస్త్రి శ్రీమద్రామాయణ మహాకావ్యమును గానము చేయుచూ అందలి ఆయాఘట్టములను సవివరముగా నుపన్యసించినారు.

శ్రీమద్రామాయణము, మహాభారతము భారతీయులకు పూర్వేతిహాసములు ఈ రెండును స్వార్థపరత్వముతో కుటుంబమునం దేర్పడిన కల్లోలములను దానివలన కలిగిన లాభనష్టములను తెలియ చేయు చారిత్రాత్మక గ్రంథములు. ఇవి కవులకు మహాకావ్యములుగను, పౌరాణికులకు మహాపురాణములుగాను, తత్వ విదులకు నియమ నిబంధనాత్మకములగు సాంఘిక ధర్మశాస్త్రములుగను, ఉపనిషత్తులై యున్నవి. ఈరెండు గ్రంథములను దైనందిన జీవితమున ఉపాదేయములు.

శ్రీమద్రామాయణము (వాల్మీకి మహర్షి రచితము)లో వ్యక్తిగత రాజ్యాధికార గౌరవ వాంఛలు ప్రబలమై కుటుంబమునం దేర్పడిన చిక్కాకు మూలమున మహాత్యాగ ధనులైన ఇరువురు సుశిక్షిత క్షత్రియుల నడవడి ఇతివృత్తముగాగలది.

వీరిరువురి యందలి నైతిక బలము వంశ మర్యాదలను కాపాడి దేశక్షోభమునకు మూలమగు దుర్మార్గ వర్తనుల పీడనుండి దేశము సురక్షితముగా చేయబడినది. ఇందెదురగు అనేక చిక్కులు, సమయము ననుసరించి విధి తప్పని మార్గములలో నిరిరువురూ నడచిన నడవడిక దేశమునకు తెలియ చెప్పునట్టి చరిత్రతో అనేక విధి నిషేధములు, సాంఘికనిర్ణయములు,సత్ప్రవర్తనము, బోధింపబడినవి.

ఈ విశేషములను తెలుపుతూ ప్రతి ఘట్టమును శ్రీశాస్త్రి రసవంతంగా బోధ చేసినారు. నేటి కాలమున మానవ సమాజమునకు కావలసిన నడవడిక యంతయూ వీరు రామాయణమునందలి ఉదాహరణములతో తెలియ జేశారు. (ఒ వి)

—...

లారీప్రమాదంలో ఇరువురి మృతి

రాయ్‌పూర్, ఏప్రిల్ 23

జెమ్‌ఫ్ శారా సమీపంలో శివనాథ్ నదిపైగల బ్రిడ్జిమీదినుండి ఒక లారీ క్రింద పడడంవల్ల దానిలోగల ఇద్దరు వెంటనే మరణించారు. మరో ఇద్దరికి తీవ్రంగాయాలు గిలాయి.

తెలుగు నవల "నారాయణరావు"

ఒరియా అనువాదం నిర్ణయింపబడలేదట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

"నారాయణరావు" అన్న తెలుగు నవలను ఒరియా భాషలోకి అనువదించాలన్న నిర్ణయము జరగలేదని కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ లోక్‌సభలో శ్రీ మధుసూదనరావు ప్రశ్నకు యిచ్చిన సమాధానములో తెలియ చేశారు.

శిక్ష తగ్గింపు

ఇరవైముగ్గురు ఖైదీల విషయములో మరణశిక్ష యావజ్జీవఖైదుగా తగ్గించబడినదనీ, మరో రెండు సందర్భాలలో శిక్ష తగ్గించారనీ కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ బి యస్. దాతార్ లోక్‌సభలో శ్రీ డి. సి శర్మ ప్రశ్నకు యిచ్చిన లిఖిత పూర్వక సమాధానములో తెలియ చేశారు

హైదరాబాదులో రంగస్థలం

1960 ఫిబ్రవరి 29వ తేదిన అడిగిన ప్రశ్న సందర్భముగా, హైద్రాబాదులో రంగస్థల నిర్మాణము ఎంత వరకూ సాగిందో తెలియ జేయవలిసిందని శ్రీ మధుసూదనరావు లోక్‌సభలో వేసిన ప్రశ్నకు కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి, శ్రీ హుమాయూన్‌కబీర్ సమాధానముచెబుతూ ఆ రంగస్థలానికి 1960 మార్చి 29వ తేదీన శంకుస్థాపన జరిగిందనీ, నిర్మాణము సాగుతోందనీ, 1961 మే లో టాగూరు శత జయంత్యుత్సవాలకినాటిఅది పూర్తి అవుతుందని అనుకుంటున్నారనీ తెలియ జేశారు.

—

సృష్టిచరిత్ర గ్రంథ అంకితోత్సవం

హైద్రాబాద్, ఏప్రిల్ 24

శ్రీ గాలిరత్నం రచించిన "సృష్టి చరిత్ర నిన్నరాత్రి హైద్రాబాదు చిరాగలీ లేన్‌యందు ఆవిష్కారం కాబడి, ఆంధ్రప్రదేశ్ పబ్లికుసర్వీస్ కమీషను వర్తమాన చైర్మన్, శ్రీ ఎస్. నీలకంఠం (ఎం. బి. యి.)కు అంకితం యివ్వబడింది మేజర్ (రిటైర్డు) ఎం. పి. రావు ఆవిష్కరణోపన్యాసము చేసిరి. డాక్టరు ద్వారకాబాయి గ్రంథ ప్రదానం చేసిరి. ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చికి మాజీ అధ్యక్షులయిన డాక్టరు ఇ. ప్రకాశం (డి.డి) అధ్యక్షతన మెథడిస్టు చర్చికి ప్రస్తుత బిషప్‌గానున్న శ్రీ సి. హెచ్ లూక్ ధ్యానకూటములో నడిపించిరి. జె. సి. ఐ. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి.చార్లెస్ శ్రీ రత్నంగారి విశేష శక్తిసామర్థ్యాలను, గుణలక్షణాలను నొక్కిచెప్పి శ్రీ నీలకంఠ సద్గుణసంపత్తిని అపూర్వమయిన హోదా గౌరవాలమగూర్చి ప్రశంసించి శుభాశాంసలు చెప్పిరి. అఖిలభారత ఆంధ్ర రచయితల మహాసభల అధ్యక్షులు శ్రీ బోయి భీమన్న శ్రీ రత్నం శ్రీ నీలకంఠముల నభినందించి, పుస్తక రచన దివ్యముగ నున్నదనిన్నీ అట్టి శైలియందు వ్రాసిన తొలి క్రైస్తవ రచన ఇతరుల కనేకులకు అంగీకృతముగ నుండుననిన్నీ శైలియందలి అనేక శృంగార ఘట్టములు శ్రీ రత్నం ఇట్టి రచనయందు వెలువర్చిన నది గొప్పసేవగ నుండునన్న సలహానిచ్చిరి. తదనంతరము విందు జరిగెను. (ప్ర. వి.)

—

అమెరికన్ అంధుల సహాయార్థం భారతీయ వస్త్రాలంకరణ రీతుల ప్రదర్శనం

న్యూయార్క్, ఏప్రిల్ 24

అమెరికాలో అంధ కళాశాల విద్యార్థులకు, వయోజనులకు పనికివచ్చే రికార్డు చేయబడిన పాఠ్య గ్రంథాలను కొనటానికి ధన సహాయార్థం మే 17వ తేదీన యిక్కడ "భారతీయ వస్త్రాలంకరణ" రీతుల ప్రదర్శన జరుగుతుంది. దీని నిర్వహణలో భారతీయ మహిళలుకూడా పాల్గొంటారు.

భారత జేబుపు 40 రకాల దుస్తుల అలంకరణలు ప్రదర్శింపబడే యీ కార్యక్రమంలో భారత రాయబార కార్యాలయోద్యోగుల భార్యలు, కుమార్తెలు, ప్రఖ్యాత రంగస్థల సినిమా తారలు పాలెట్ హోమ్, మొయీన్ ఓహారా కూడా పాల్గొంటారు.

"రికార్డింగ్ ఫర్ ది బ్లైండ్" సంస్థ ప్రెసిడెంట్ ఫ్రెడరిక్ బి. పేన్ సతి, బి. కె. నెహ్రూ సతి యీ సహాయార్థ ప్రదర్శనను తలపెట్టారు.

దేశంలో 50 లక్షల టన్నుల ధాన్యం నిల్వ ఏర్పాటు

అమెరికాతో భారతాధికారుల చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

50లక్షల టన్నుల ఆహారధాన్యాల నిల్వను ఏర్పాటుచేసే విషయమై భారత ప్రభుత్వాధికారులకు స్థానిక అమెరికన్ అధికారులకు మధ్య జరిగిన చర్చలు ప్రగతి సూచకముగా ఉన్నాయి. వచ్చే ఐదేళ్ళలో దేశావసరాలకుగాను ఆహారధాన్యాల సప్లయి వ్యవహారముకూడా చర్చించ బడింది.

నిన్న సాయంత్రము ఆహారశాఖ కార్యదర్శి శ్రీ బి. బి. ఘోష్ అమెరికాకు ప్రయాణమై వెళ్ళాడు. ఏప్రిల్ 26న శ్రీ పాటిల్ ప్రయాణమై అమెరికా వెళ్ళి రెండు వారాలు - ప్యరటించే సందర్భముగా ఈ సంప్రదింపులకు కుదిరూపము ఇవ్వబడుతుంది.

—...

మళ్లీ షోయబ్-మురార్జీ చర్చలు

కరాచీ, ఏప్రిల్ 24

నిన్న రావల్పిండి నుండి ఇక్కడికి వచ్చిన పాకిస్తాన్ ఆర్థిక మంత్రి షోయబ్ ఇండో - పాకిస్తాన్ ఆర్థిక సమస్యల పూర్తి పరిష్కారానికి తాను, భారత ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ మళ్ళీ సంప్రదింపులు జరుపగలమన్నాడు. ఎప్పుడీ సమావేశం జరిగేదీ ఆయన చెప్పలేదు.

అయూబ్‌ఖాన్‌తోపాటు షోయబ్ కామన్వెల్తు ప్రధానుల సమావేశానికై లండన్ వెళ్తున్నాడు. పాకిస్తాన్ ఆర్థిక సమస్యల నాతడు వివిధ కామన్వెల్తు ప్రధానులతో కూడా చర్చిస్తాడట.

—

ప్రకృతి శిక్షణ శిబిరం

హైద్రాబాద్, ఏప్రిల్ 24

హైదరాబాదులోని అమీర్‌పేట ప్రకృతి చికిత్సాలయములో మే నెల 20 వ తేదినుండి 30 వ తేదివరకు ప్రకృతి శిక్షణ శిబిరం నడుపనిశ్చయించబడింది. ఈ శిబిరములో పాల్గొనువారలకు ఉచిత గృహవసతులు. చికిత్సాలయం తరపున ఏర్పాటు కాగలవు. ప్రతి వారు తమ వెంట పరుపు లేక ఖంజాన, ప్లేటు, గ్లాసు, చాకు, ఒక చెంబు తెచ్చుకొనవలయును. భోజన ఏర్పాట్లు ప్రకృతి సిద్ధాంతముల ప్రకారము ఏర్పాట్లు చేస్తారు. భోజనపు ఖర్చులు భరించాలి.

ఈ శిబిరములో ప్రకృతి జీవనము, చికిత్సలు, యోగాసనములు, ఆహార విహారాది నియమములు శిక్షణ గరుపబడును. శిబిరములో పాల్గొనువారు మే నెల 10 వ తేదీనాటికి తెలుపవలసి యున్నది.

—

సికింద్రాబాదు కాంగ్రెసు సివిక్ బోర్డు

సికింద్రాబాదు, ఏప్రిల్ 24

సికింద్రాబాదు కాంగ్రెసు కమిటి సివిక్ ఎన్నికల నిర్వహణకై 8 మంది సభ్యులతో కూడుకొన్న ఈ దిగువ బోర్డును ఏర్పరచినది.

శ్రీ ఎ.విశ్వనాథరావు చైర్‌మెన్ కె.ఎస్.సత్యనారాయణ ఎం.ఎల్.ఎ., బి.వి. గురుమూర్తి ఎం.ఎల్.ఎ., వై ఎస్. రావు ఎం.ఎల్.సి., ఎస్. ఆర్. వెంకటేశం, మడూరి నరసింహారావు, డి. రాంలాల్, ఎ సర్దార్‌సింగ్(కనీనర్) ప్రత్యేక ఆహ్వానితులు ఎం, సూర్యనారాయణ, బి ఆర్.లక్ష్మయ్య జె. బి. ముత్యాలరావు ఎం ఎల్.ఎ. ఎల్. లింగి శెట్టి.

—

ప్రైస్ పేజి షెడ్యూలు

అన్ని పత్రికలకు వర్తింప చేయనిది ప్రయోజనం ఉండదని శ్రీ నాయర్

కలకత్తా, ఏప్రిల్ 24

పుటలబట్టి పత్రికలధర నిర్ణయించే షెడ్యూలులో 12 పైసలకు పైబడి వెలగల పత్రికల చేర్చక పోవడం అన్యాయమని వాస్తవంలో చిన్న పత్రికలకు అట్టి పెద్ద పత్రికల నుండే అధికంగా పోటీకలదని ఈ షెడ్యూలును అన్ని పత్రికలకు వర్తింప చేయడం అవసరమంటూ మాతృభూమి కాలికట్ (కేరళ) మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్. నాయర్ ఒక ప్రకటన చేశారు.

—

గాంధీ దండుచే మద్యనిషేధ ప్రచారము

మునగాల, ఏప్రిల్ 24

మునగాలకు 1న్నర మైళ్ళ దూరములోగల తురకగూడెం గ్రామంలో మద్యనిషేధ ప్రచారము గావించుకొంటూ గాంధీదండు ప్రవేశించింది.

గ్రామాన్ని ఆనుకొనిఉన్న తాటి చెట్లనన్నింటిని కలాలీలు బేదఖల్ గావించి కల్లుగీస్తున్న వైనాన్ని గాంధీ దండు గమనించి వెంటనే వారి

మొత్తం కార్మిక వర్గ శ్రేయస్సుకు కృషి

కేవలం ఫ్యాక్టరీ కార్మికులతో సరిపెట్టుకోవలదని ఐ.ఎన్.టి.యు.సి. కి శ్రీ నీలం సంజీవరెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 11 వ వార్షిక మహాసభను ప్రారంభిస్తూ ఒక ఫ్యాక్టరీ కార్మికుల కొరకేగాక వడ్డకువెళ్ళి నీరా లైసెన్సులున్నవాయని యడుగగా వారులేవని బదులు చెప్పుటతోటే చట్టవిరుద్ధమైన పనులు గావిస్తున్నారని వారిని మందలించగా అక్కడి గీత పారిశ్రామికులే స్వయముగా కల్లు కుండలను పగులగొట్టి గెలలను నరికివేశారు. ఈ అరాజకానికి అంతటికి ప్రధాన కారకులు ఎక్సైజు పోలీసు శాఖవారేనని యిక్కడి (పజంతా గాంధీ దండుకు ఫిర్యాదులు చేస్తున్నారు.

మొత్తం కార్మికవర్గం ప్రయోజనాల కొరకు పనిచేయాలని ఐ. ఎన్. టి. యు.సి.నిర్ణయించారు. కాంగ్రెస్,ఐ.ఎన్. టి. యు. సి. కూడ ప్రజాభ్యుదయానికే కృషి చేస్తున్నవన్నారు. ఐ. ఎన్. టి. యు. సి. కార్యాలయాల ఉద్యోగులు, వ్యవసాయం, వివిధ అభివృద్ధి ప్రాజక్టుల ఉద్యోగుల ప్రయోజనాల్ని కూడ కాపాడాలన్నారు.

ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ జి. రామానుజం తన అధ్యక్షోపన్యాసంలో వివాదాస్పదమైనఅంశాల్ని రాజీ చర్చలద్వారా పరిష్కరించడానికి అంగీకరించని ఉద్యోగుల్ని,కార్మిక సంఘాల్ని "వెలివేయవలసిందిగా" ప్రభుత్వాన్ని కోరారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. వాసవద నివేదికను సమర్పిస్తూ దేశంలో ఐ. ఎన్. టి. యు. సి. కి 1246 సంఘాలున్నవనీ 14,00679 సభ్యత్వం ఉందనీ అన్నారు.

టెండరు నోటీసు

మా షక్కర్‌నగర్ ఫ్యాక్టరీలో నూతన కండిషనులోవున్న హార్డువేర్ వస్తువులు, వ్యవసాయ పనిముట్లు, ఇంజనీరింగ్ సామానులు, ప్యాకింగులు, కెమికల్సు, మరియు తడిశర వస్తువుల కొనుటకు టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరములను దిగువ సంతకము చేసినవారినుండి కార్యాలయపు పనివేళలలో రు. 1/- నగదు లేక మనియార్డరుద్వారా చెల్లించి పొందవచ్చును.

ప్రతిదాని విషయములోను రు. 500/- డిపాజిట్ పైకములో టెండర్లు 16-5-1960 సా॥ 3-00 గం॥ లోపు మాకు అందునట్లు పంపవలెను.

ఆబిడ్‌రోడ్, హైద్రాబాద్ (ఆం. ప్ర.) } సేల్స్ ఆఫీసర్ నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

సికింద్రాబాద్ నుండి మా అభిమానులకోరికపైన త్వరలో

మా బ్రాంచీని

మార్కెట్‌రోడ్, సికింద్రాబాద్‌నందు ప్రారంభించుచున్నాము.

ఫోన్: 74677.

ఆగ్రా మిఠాయిఘర్ & రెస్టారెంట్

హెడ్డాఫీసు: చార్‌కమాన్.

స్వచ్ఛమైన నేతితో తయారుచేయబడిన స్వీట్స్ తినుబండారములకు ప్రసిద్ధ కేంద్రము.

(A.A.)

ప్రకటన

హైద్రాబాదు- ముషీరాబాదు రోడ్డునందుగల గ్రామపరిశ్రమల శిక్షణ కేంద్రములో దిగువ వృత్తిపనులలో శిక్షణపొందుటకు దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి.

శిక్షణ సౌకర్యాలుగల వృత్తులు :- (1) నేత-నూలు, ఉన్నివని. (2) రంగులు వేయుట. (3) అల్లిక. (4) రంగుదారాల కుట్టు. (5) లక్కసామాను, బొమ్మలతయారీ. (6) రేటాన్ (Rettan). చేతితో కాగితం తయారీ. (8) నూనె తీయుట. (9) తోలు పదును. తోలువస్తువులతయారీ.

ఇక్కడ 1960 జూన్ 1 వ తేదినుంచి 1961 ఏప్రిల్ నెలాఖరువరకు ఒక సంవత్సరము శిక్షణ యొసగబడును.

దరఖాస్తులు 1960 మే 16 వ తేదీ లోపునగాని, ఆ తేదీనగాని గ్రామపరిశ్రమల శిక్షణ కేంద్ర సూపరింటెండెంటుగార్కి చేరాలి. వాటిలో వయస్సు, అర్హతలు, అనుభవము, యితర వివరములు పూర్తిగా పేర్కొనబడవలెను. ఏ పరిశ్రమలలో శిక్షణ పొందదలచుకున్నారో కూడ పేర్కొనబడాలి. వృత్తిపని వారి కుటుంబానికి చెందిన వృత్తి, ప్రభుత్వం గుర్తించిన ఏ పాఠశాలలోనైన 5 వ తరగతి చదివినవారికి ముఖ్యముగా గ్రామప్రాంతములవారికి ప్రాధాన్యత యివ్వబడును. అభ్యర్థులు 25-5-60 న హైద్రాబాదు ముషీరాబాదు రోడ్డులోని గ్రామ పరిశ్రమల శిక్షణ కేంద్రానికి ఇంటర్వ్యూ నిమిత్తం తమ స్వంతఖర్చులపై రావలెను.

అర్హులైనఅభ్యర్థులకు నెలకు 12-86 రూ॥ చొ॥ న కొన్నిస్టయిఫెండ్లు యివ్వబడును.

సం॥ ఆర్. వి. రావ్,
పరిశ్రమల వాణిజ్య డైరెక్టర్ తరపున.

ప్రథమ చందాదారులకు సౌకర్యం

విజయవాడనుంచి త్వరలోనే వెలువడనున్న

ఆంధ్రజ్యోతి

(కొత్త దినపత్రిక)

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు యం. పి.

ప్రచురణ ప్రారంభమయ్యేలోగా చందాదారులుగా చేరేవారికి సాలుసరి చందా రు. 25/-లు మాత్రమే

ప్రచురణ ప్రారంభమైన తర్వాత సాలుసరి చందా రు. 31/- లు

గ్రంథాలయాలు, ఇతర సంస్థలు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోగలవని ఆశిస్తున్నాము.

చందాలు పంపేవారు, అడ్వర్‌టైజ్‌మెంట్, ఏజెన్సీల ఏవరాలు కోరేవారు కింది చిరునామా వ్రాయాలి :-

మేనేజర్, ఆంధ్రజ్యోతి

"ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్" పో. బా. నెం.